

ప్రజావీక్షణం

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

PJV ప్రజా వీక్షణం టీవి

Subscribe

www.prajaveekshanam.in సంపుటి:16 సంచిక :338 02 సోమవారం నవంబర్ 2026 పేజీలు : 08 వెల:రూ.2/-

Published from : Vijayawada, Krishna, Guntur, Kakinada, Vishakhapatnam, Vijayanagaram, Prakasham, Kadapa, Kurnool, Tirupathi, Anantapur, East Godavari, West Godavari

'ఓట్ చోరీ'పై నిరసన..

రాహుల్, రేవంత్‌పై కేటీఆర్ ఘాటు సెటైర్లు



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీ రామారావు (కేటీఆర్) ధ్వజమెత్తారు. 'ఓట్ల చోరీ' ఆరోపణలపై నవంబర్ 1న ఢిల్లీలో 'ఇండియా' కూటమి తలపెట్టిన నిరసనను ఉద్దేశించి ఆయన సామాజిక మాధ్యమాల వేదికగా ఎద్దేవా చేశారు.ఈ మేరకు కేటీఆర్ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. "'ఓటుకు నోటు దొంగ'తో కలిసి 'ఎమ్మెల్యేల దొంగ' ఢిల్లీలో 'ఓట్ల చోరీ'కి వ్యతిరేకంగా నిరసన చేయడం కాంగ్రెస్‌కే చెల్లింది" అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తెలంగాణలో పదిమంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపులను ప్రోత్సహించిన రాహుల్ గాంధీ, ఇప్పుడు 'ఓటుకు నోటు' కేసులో నిందితుడైన రేవంత్ రెడ్డితో కలిసి దేశంలో ఓట్ల దొంగతనం గురించి ధర్నా చేయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.

మిగతా 2 లో

ఇరాన్‌లో మరిన్ని లక్ష్యాలున్నాయ్:

ట్రంప్ సంచలన వ్యాఖ్యలు



-ఇరాన్‌లో ఇంకా ఒకటి, రెండు లక్ష్యాలు మిగిలి ఉన్నాయన్న ట్రంప్

-వాటిని 10 నిమిషాల్లోనే పూర్తి చేస్తామని వ్యాఖ్య

-ట్రంప్ వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన ఇరాన్ సుప్రీం లీడర్

-భౌగోళిక పరిమితులు లేని ప్రతిస్పందన ఉంటుందని హెచ్చరిక

-అమెరికా మధ్యంతర ఎన్నికల తర్వాత దాడులు జరగొచ్చన్న అంచనాలు

అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరోసారి భగ్గుమన్నాయి. ఇరాన్‌లో ఇంకా ఒకటి రెండు లక్ష్యాలను ఛేదించాల్సి ఉందని, ఆ పనిని కేవలం 10 నిమిషాల్లోనే పూర్తి చేయగలమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ వ్యాఖ్యలపై ఇరాన్ సుప్రీం లీడర్ మోజ్తబా ఖమేనీ తీవ్రంగా స్పందించారు.

వివరాలు 2లో

దుకాణాలను బీజేపీ బలవంతంగా మూసివేయిస్తోంది..

రాహుల్ గాంధీ ఆరోపణలు

02



-ఢిల్లీలో దుకాణాల మూసివేతపై కాంగ్రెస్, బీజేపీ మధ్య మాటల యుద్ధం

-రామ్‌లీలా మైదానంలో 'ఇండియా' కూటమి భారీ ర్యాలీ

-పండగల వేళ వ్యాపారాలు దెబ్బతింటాయని వ్యాపార సంఘాల ఆందోళన

-ర్యాలీని నవంబర్ 10 తర్వాత నిర్వహించాలని వ్యాపారుల విజ్ఞప్తి



02

కేంద్ర ఖజానాకు కాసుల వర్షం..

23 శాతం పెరిగిన జీఎస్టీ వసూళ్లు

-అక్టోబర్‌లో స్థూల జీఎస్టీ వసూళ్లు రూ.2.31 లక్షల కోట్లు

-గతేడాదితో పోలిస్తే వసూళ్లలో 22.9 శాతం వృద్ధి

-రిఫండ్ల తర్వాత నికర ఆదాయం రూ.2.03 లక్షల కోట్లు

పసిడి ప్రియులకు ముందే దీపావళి..

భారీగా తగ్గిన బంగారం, వెండి ధరలు

02



దూసుకొస్తున్న మురాసు తుపాను.. ఏపీ, తెలంగాణకు భారీ వర్ష సూచన!



బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం మరింత బలపడి మురాసు తుపానుగా మారింది. ఆదివారం ఉదయం 11.30 గంటలకు నైరుతి, దానికి ఆనుకుని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తుపాను కేంద్రీకృతమైనట్లు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. ఇది పశ్చిమ వాయవ్య దిశగా కదులుతూ నవంబర్ 2వ తేదీ ఉదయానికి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని తెలిపింది. అనంతరం ఉత్తర వాయవ్య దిశగా పయనిస్తూ నవంబర్ 2 అర్ధరాత్రి నుంచి నవంబర్ 3 తెల్లవారుజామున మధ్య నెల్లూరు–నర్సాపురం మధ్య దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాన్ని దాటే అవకాశం ఉందని అంచనా వేసింది.గంటకు 120 కిలోమీటర్ల వేగంతో గాలులుఆదివారం ఉదయం 11.30 గంటలకు మురాసు తుపాను గంటకు 23 కిలోమీటర్ల వేగంతో పశ్చిమ వాయవ్య దిశగా కదులుతున్నట్లు ఐఎండీ తెలిపింది. ప్రస్తుతం ఇది చెన్నైకి తూర్పు ఆగ్నేయంగా 560 కిలోమీటర్లు, విశాఖపట్నానికి దక్షిణ ఆగ్నేయంగా 660 కిలోమీటర్లు, నెల్లూరుకు తూర్పు ఆగ్నేయంగా 630 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. తీరం దాటే సమయంలో గంటకు 100 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని, గాలుల వేగం అప్పుడప్పుడు 120 కిలోమీటర్లకు చేరవచ్చని హెచ్చరించింది.తెలుగు రాష్ట్రాల్లో అత్యంత భారీ వర్షాలుతుపాను ప్రభావంతో నవంబర్ 2, 3 తేదీల్లో కోస్తాంధ్ర, రాయలసీమ, తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది.

వివరాలు 2లో

సన్నబియ్యం ధరలకు కళ్లెం..



తెలంగాణలో గరిష్ఠ ధరలను ఖరారు చేసిన ప్రభుత్వం

2 లో

- తెలంగాణలో సన్న బియ్యం ధరల నియంత్రణకు చర్యలు
- రకాలను బట్టి గరిష్ఠ చిల్లర ధరలను ఖరారు చేసిన ప్రభుత్వం
- నిర్ణీత ధరల కంటే ఎక్కువకు అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- కూకట్‌పల్లిలో తనిఖీలు, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు

పట్టాలెక్కిన బెంగళూరు–ముంబై వందే భారత్ స్లీపర్ రైలు..

ప్రారంభించిన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్



బెంగళూరు–ముంబై వందే భారత్ స్లీపర్ రైలు పట్టాలెక్కింది. కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఆదివారం జెండా ఊపి దీనిని ప్రారంభించారు. 16 కోచ్‌లు ఉన్న ఈ రైలు బెంగళూరులోని సర్ ఎం. విశ్వేశ్వరయ్య టెర్మినల్ నుంచి బయలుదేరింది. (ఖుఅనవ దీష్ణుతీఖ్ ఞశ్రీవవజూవతీ ఎతీఖుఅఅ) సోమవారం ఉదయం 6.15 గంటలకు ముంబైలోని ఛత్రపతి శివాజీ మహరాజ్ టెర్మినస్‌కు ఇది చేరుకుంటుంది. కంద్ర మంత్రులు ప్రహ్లాద్ జోషి, హెచ్.డి. కుమారస్వామి, కేంద్ర సహాయ మంత్రులు వి. సోమన్న, శోభా కరంద్లాజె, పార్లమెంటు సభ్యులు తేజస్వి సూర్య, పి.సి. మోహన్, సి.ఎన్. మంజునాథ్ సహా పలువురు ప్రముఖులు ఈ రైలు ప్రారంభ కార్యక్రమానికి హాజరయ్యారు.

మిగతా 2లో...

పులివెందులలో ఈ పరిస్థితికి జగనే కారణం:



02

-పులివెందులలో ఉద్రిక్తతలకు జగనే కారణమన్న మంత్రి లోకేశ్

-గతంలో ఏకగ్రీవాలు చేసి ఇప్పుడు ప్రజాస్వామ్యంపై నీతులు చెబుతున్నారని విమర్శ

-ప్రజాప్రభుత్వంలో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహిస్తున్నామని స్పష్టీకరణ

-బెంగళూరు నుంచి వచ్చి గొడవలు సృష్టించి తిరిగి వెళ్లిపోయారని ఆరోపణ

ప్రజావీక్షణం
దినపత్రిక

ఇరాన్‌లో మరిన్ని లక్ష్యాలున్నాయ్:

ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి

ట్రంప్ వ్యాఖ్యలపై ఇరాన్ సుప్రీం లీడర్ మోజ్తబా ఖమేనీ తీవ్రంగా స్పందించారు. ఎలాంటి దుందుడుకు చర్యకైనా తక్షణమే, భౌగోళిక పరిమితులు లేకుండా బదులిస్తామని హెచ్చరించారు. దీంతో పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి.శనివారం ఫ్లోరిడాలోని తన నివాసంలో ట్రంప్ విలేకరులతో మాట్లాడారు. "మేము వారి అణు సామర్థ్యాన్ని దెబ్బతీశాం. ఇంకా ఒకటి లేదా రెండు సైట్లను చూసుకోవాలి. పికాక్స్ మౌంటెయిన్ అనే ప్రాంతం ఉంది, దాన్ని చాలా వేగంగా పూర్తి చేయవచ్చు" అని ట్రంప్ పేర్కొన్నారు. ఈ వారంలోనే దాడి ఉంటుందా? అని ఓ విలేకరి అడగ్గా.. "అలాంటి మూర్ఖపు ప్రశ్న ఎందుకు అడుగుతారు? ఒకవేళ నేను దాడి చేస్తే మీకు చెబుతానా?" అని ఆయన ప్రశ్నించారు. ఇరాన్‌తో చర్చలు బాగానే సాగుతున్నా, వారు నమ్మదగిన వారు కాదని అన్నారు.మరోవైపు, ఇరాన్ సుప్రీం లీడర్ మోజ్తబా ఖమేనీ తన సైనిక కమాండర్లతసమావేశమయ్యారు. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం.. ఇది ఆయన సైనిక అధికారులతో జరిపిన మొదటి అధికారిక సమావేశం. "ఏ స్థాయి లేదా ఏ రకమైన బెదిరింపైనా సరే.. తక్షణ, ప్రభావవంతమైన, భౌగోళిక పరిమితులు లేని ప్రతిస్పందన ఇవ్వాలి" అని ఆయన ఆదేశించినట్టు తెలుస్తోంది. అమెరికా-జియోనిస్ట్ శత్రువుకు చెందిన అన్ని రకాల ఆస్తులను లక్ష్యాల జాబితాలో చేర్చాలని కూడా ఆయన సూచించారు.ఈ ఏడాది ఫిబ్రవరి 28న అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన దాడుల్లో ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మరణించిన తర్వాత ఇరు దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. జూన్‌లో ఓ ఒప్పందం కుదిరినప్పటికీ అది విఫలమైంది. నవంబర్ 3న అమెరికా మధ్యంతర ఎన్నికలు ముగిశాక కొత్త దాడులు జరగవచ్చని కొన్ని నివేదికలు హెచ్చరిస్తున్నాయి. స్వల్పకాలిక, తీవ్రమైన సైనిక చర్యకు సిద్ధంగా ఉండాలని అమెరికా తమ గల్ఫ్ మిత్రదేశాలను హెచ్చరించినట్టు తెలిసింది. కాగా, అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో మాట్లాడుతూ.. ఇరాన్‌పై దాడి విషయంలో అధ్యక్షుడు ట్రంప్ ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని, అయితే సైనిక లక్ష్యాలను సాధించగల సామర్థ్యం తమకు ఉందని వ్యాఖ్యానించారు.

'ఓట్ చోరీ'పై నిరసన..

రాహుల్, రేవంత్‌పై కేటీఆర్ ఘాటు సెటైర్లు

మొదటిపేజీ తరువాయి

చెల్లింది" అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తెలంగాణలో పదిమంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపులను ప్రోత్సహించిన రాహుల్ గాంధీ, ఇప్పుడు 'ఓటుకు నోటు' కేసులో నిందితుడైన రేవంత్ రెడ్డితో కలిసి దేశంలో ఓట్ల దొంగతనం గురించి ధర్నా చేయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. "భారత ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి" అంటూ తన పోస్ట్‌ను ముగించారు.ఓటర్ల జాబితా సవరణలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ, కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ విపక్షాలు ఢిల్లీలో నిరసన చేపట్టనున్నాయి. కన్నాట్ ప్లేస్ నుంచి రాంలీలా మైదానం వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు రాహుల్ గాంధీ ప్రకటించారు. అయితే, ఈ ర్యాలీకి ఎలాంటి అనుమతి తీసుకోలేదని ఢిల్లీ పోలీసులు స్పష్టం చేశారు. ఈ నిరసనపై కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్ స్పందిస్తూ.. గందరగోళం సృష్టించే బదులు గాంధేయ మార్గంలో శాంతియుతంగా నిరసన తెలపాలని సూచించారు

సన్నబియ్యం ధరలకు కళ్లెం..

తెలంగాణలో గరిష్ఠ ధరలను ఖరారు చేసిన ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి

తెలంగాణలో సన్న బియ్యం ధరల పెరుగుదలకు రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకట్ట వేసింది. మిల్లర్లు, వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి, అక్రమ నిల్వల ద్వారా ధరలను పెంచుతున్నారన్న ఆరోపణల నేపథ్యంలో పౌరసరఫరాల శాఖ రంగంలోకి దిగింది. వినియోగదారులపై అదనపు భారం పడకుండా వివిధ రకాల సన్న బియ్యంపై గరిష్ఠ చిల్లర ధరలను ఖరారు చేస్తూ నిర్ణయం తీసుకుంది.శనివారం మిల్లర్లు, వ్యాపారులతో నిర్వహించిన ఉన్నత స్థాయి సమావేశంలో ఈ ధరలను ఖరారు చేశారు. తాజా నిర్ణయం ప్రకారం.. బీపీటీ, కేఎన్ఎం రకం బియ్యం కిలోకు గరిష్ఠంగా రూ.66, తెలంగాణ సోనా, ఆర్ఎన్ఆర్ రకం రూ.74, అలాగే హెచ్ఎంటీ, జేఎస్ఆర్ రకాలను రూ.79 మించి విక్రయించకూడదు. ప్రభుత్వం నిర్ణయించిన ఈ ధరల పట్టికను ప్రతి దుకాణంలోనూ వినియోగదారులకు కనిపించేలా తప్పనిసరిగా ప్రదర్శించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.ఇటీవల మార్కెట్‌లో నాణ్యమైన సన్నబియ్యం కిలో రూ.75 నుంచి రూ.95 వరకు విక్రయిస్తున్న నేపథ్యంలో, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు అధికారులు తనిఖీలు ముమ్మరం చేశారు. శనివారం హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి పరిధిలో నిర్వహించిన తనిఖీల్లో తూకంలో తేడాలు, ఎంఆర్‌పీ స్టిక్కర్ల ట్యాంపరింగ్ వంటి ఉల్లంఘనలపై ఆరు కేసులు నమోదు చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఐపీసీ సెక్షన్ 420తో పాటు నిత్యావసర వస్తువుల చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

పాఠశాల పక్కన నిలిచిన మురికి నీరు...

జహీరాబాద్, నవంబర్ 01 (ప్రజా వీక్షణం):



ఝరాసంగం మండలంలోని ఝరాసంగం గ్రామంలో ప్రాథమిక ఆంగ్ల పాఠశాలలో మురికి కాలువ నిండడంములో పూర్తిగ మురుగు నీరు నిలిచి పోవడంతో చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. పాఠశాల ప్రహరీ గోడ పక్కనే ఉన్న కాల్వలో చెత్త, వేదరం ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలతో లతో నీరు నిలిచిపోయి దుర్వసన వెద జలుతుందన్నారు. దీని నుండి వస్తున్న దుర్వాసనతో పిల్లలు తరగతి గదుల్లో కూర్చోలేక పోతున్నారన్నారు. దోమలు వివరీతంగా పెరుకోపోయి అంటు వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని తల్లిదండ్రులు, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. పాఠశాలలో చదువు కునేది చిన్న పిల్లలు కావడంతో ఇప్పటికైన గ్రామ పంచాయితీ అధికారులు, సంబంధిత శాఖ అధికారులు స్పందించి వెంటనే మురికి కాలువలు శుభ్రం చేయించి పిల్లలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించాలని తల్లి దండ్రులు కోరుతున్నారు.

దూసుకొస్తున్న మురాసు తుపాను..
ఏపీ, తెలంగాణకు భారీ వర్ష సూచన!

తెలుగు రాష్ట్రాల్లో అత్యంత భారీ వర్షాలు
తుపాను ప్రభావంతో నవంబర్ 2, 3 తేదీల్లో కోస్తాంధ్ర, రాయలసీమ, తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. ముఖ్యంగా నవంబర్ 3న తెలంగాణలో అక్కడక్కడ అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. నవంబర్ 4న కూడా తెలంగాణలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయని వెల్లడించింది. నవంబర్ 1, 2 తేదీల్లో తమిళనాడులో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. కోస్తాంధ్ర, యానాంలో నవంబర్ 2, 3 తేదీల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయని పేర్కొంది. ఛత్తీస్‌గఢ్, దక్షిణ ఒడిశాలో నవంబర్ 3, 4 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.గాలులు, ఉరుములు, మెరుపులతో జాగ్రత్తనవంబర్ 3న తెలంగాణలో గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని, గరిష్ఠంగా 70 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని ఐఎండీ అంచనా వేసింది. నవంబర్ 2న కూడా తెలంగాణలో ఈదురుగాలులతో కూడిన ఉరుములు, మెరుపులు సంభవించే అవకాశం ఉందని తెలిపింది. తుపాను కదలికలు, వర్షాల తీవ్రతపై ప్రజలు వాతావరణ శాఖ తాజా హెచ్చరికలను గమనించాలని సూచించింది.ఒడిశాలో హై అలర్ట్.. ఎన్డీఆర్ఎఫ్ బలగాలు సిద్ధంమురాసు తుపాను ఆంధ్రప్రదేశ్ తీరానికి సమీపిస్తున్న నేపథ్యంలో ఒడిశా ప్రభుత్వం అప్రమత్తమైంది. ముఖ్యంగా దక్షిణ ఒడిశా జిల్లాల్లో హై అలర్ట్ ప్రకటించింది. లోతట్టు ప్రాంతాలు, కొండ ప్రాంతాల్లో ప్రమాదకర పరిస్థితులు ఉన్న ప్రాంతాల ప్రజలను గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించింది.

పట్టాలెక్కిన బెంగళూరు-ముంబై వందే భారత్ స్లీపర్ రైలు..

ప్రారంభించిన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్

మొదటిపేజీ తరువాయి

కాగా, బెంగళూరు నుంచి ముంబైకి రాత్రి వేళ నడిచే, ప్రయాణికులకు నిద్రించే సౌకర్యం ఉన్న వందే భారత్ స్లీపర్ రైలు నంబర్ 27652 సోమవారాలు తప్ప వారానికి ఆరు రోజులు అందుబాటులో ఉంటుంది. నవంబర్ 2 నుంచి రెగ్యులర్‌గా ఎస్ఎమ్‌వీటీ బెంగళూరు స్టేషన్ నుంచి రాత్రి 7:45 గంటలకు బయలుదేరుతుంది. మరునాడు ఉదయం 11:55 గంటలకు సీఎస్ఎమ్‌టి ముంబైకి చేరుతుంది. ఈ రైలు అనంతపురం, గుంతకల్, రాయచూర్, యాద్గిర్, కలబురగి, షోలాపూర్, పూణె, కళ్యాణ్ రైల్వే స్టేషన్లలో ఆగుతుంది.మరోవైపు ముంబై-బెంగళూరు మార్గంలో నవంబర్ 3న అధికారికంగా ఈ రైలు ప్రారంభమవుతుంది. తిరుగు ప్రయాణంలో, రైలు నంబర్ 27651 రాత్రి 8:10 గంటలకు సీఎస్ఎంటీ ముంబై స్టేషన్ నుంచి బయలుదేరుతుంది. మరుసటి రోజు మధ్యాహ్నం 12 గంటలకు ఎస్ఎంవీటీ బెంగళూరుకు చేరుకుంటుంది. ఈ రైలు మంగళవారాలు తప్ప వారానికి ఆరు రోజులు నడుస్తుంది.

కేంద్ర ఖజానాకు కాసుల వర్షం..
23 శాతం పెరిగిన జీఎస్టీ వసూళ్లు

మొదటిపేజీ తరువాయి

దేశంలో వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లు భారీగా పెరిగాయి. గతేడాది ఇదే నెలతో పోలిస్తే అక్టోబర్‌లో 22.9 శాతం వృద్ధి నమోదైంది. మొత్తం వసూళ్లు రూ.2.31 లక్షల కోట్లకు చేరాయి. దేశీయ ఆర్థిక కార్యకలాపాలు పుంజుకోవడంతో పాటు దిగుమతులపై పన్ను ఆదాయం పెరగడం ఇందుకు దోహదం చేసింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం ఆదివారం విడుదల చేసిన గణాంకాలు వెల్లడించాయి.
గతేడాది అక్టోబర్‌లో స్థూల జీఎస్టీ వసూళ్లు రూ.1.88 లక్షల కోట్లు కాగా, ఈ ఏడాది రూ.2.31 లక్షల కోట్లకు చేరాయి. రిఫండ్లు మినహాయించగా నికర ఆదాయం 25.6 శాతం పెరిగి రూ.2.03 లక్షల కోట్లుగా నమోదైంది. గతేడాది ఇదే నెలలో ఇది రూ.1.61 లక్షల కోట్లుగా ఉంది.దేశీయ లావాదేవీల ద్వారా వచ్చిన జీఎస్టీ ఆదాయం 15.8 శాతం పెరిగి రూ.1.59 లక్షల కోట్లకు చేరింది. దిగుమతులపై పన్ను వసూళ్లు మాత్రం 42.2 శాతం దూసుకెళ్లి రూ.72,246 కోట్లకు చేరాయి. గతేడాది అక్టోబర్‌లో దిగుమతులపై ఐజీఎస్టీ వసూళ్లు రూ.50,796 కోట్లుగా ఉన్నాయి.ఏడు నెలల్లో రూ.14.77 లక్షల కోట్లుప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2026-27లో ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు స్థూల జీఎస్టీ వసూళ్లు 13.2 శాతం పెరిగి రూ.14.77 లక్షల కోట్లకు చేరాయి. గతేడాది ఇదే కాలంలో ఇవి రూ.13.05 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. నికర వసూళ్లు సైతం 12.6 శాతం వృద్ధితో రూ.12.69 లక్షల కోట్లకు చేరాయి.అక్టోబర్‌లో పన్ను రిఫండ్లు 6.5 శాతం పెరిగి రూ.27,934 కోట్లకు చేరాయి. దేశీయ రిఫండ్లు రూ.14,007 కోట్లు కాగా, ఎగుమతులకు సంబంధించిన రిఫండ్లు రూ.13,927 కోట్లుగా నమోదయ్యాయి. ఏప్రిల్-అక్టోబర్ మధ్య మొత్తం రిఫండ్లు 16.9 శాతం పెరిగి రూ.2.08 లక్షల కోట్లకు చేరాయి.

దుకాణాలను బీజేపీ బలవంతంగా మూసివేయిస్తోంది..

రాహుల్ గాంధీ ఆరోపణలు

మొదటిపేజీ తరువాయి

ఢిల్లీలో వ్యాపారుల నష్టాలపై కాంగ్రెస్, బీజేపీ మధ్య మాటల యుద్ధం ముదిరింది. ప్రతిపక్ష 'ఇండియా' కూటమి నిర్వహిస్తున్న ర్యాలీతో వ్యాపారాలు దెబ్బతింటాయన్న బీజేపీ ఆరోపణలకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కౌంటర్ ఇచ్చారు. ఢిల్లీలోని కనాట్ ప్లేస్‌లో దుకాణాలను బీజేపీ బలవంతంగా మూసివేయించిందని ఆరోపించారు. దీంతో వ్యాపారులకు నష్టం కలిగిస్తున్నదెవరో ప్రజలు తెలుసుకోవాలని వ్యాఖ్యానించారు. నేడు నిర్వహిస్తున్న ర్యాలీ సందర్భంగా ఆయన ఈ మేరకు ఓ వీడియోను సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశారు.ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా రామ్‌లీలా మైదానంలో 'ఇండియా' కూటమి భారీ ర్యాలీ నిర్వహిస్తోంది. పండగల సీజన్‌లో ఈ కార్యక్రమం వల్ల వ్యాపారాలు దెబ్బతింటాయని ఢిల్లీ వ్యాపార సంఘాలు గతంలోనే ఆందోళన వ్యక్తం చేశాయి. ర్యాలీని నవంబర్ 10 తర్వాత నిర్వహించాలని కోరాయి.ర్యాలీకి వచ్చే వారు ఢిల్లీలోని మార్కెట్లలో కొనుగోళ్లు చేయాలని తాము కోరామని రాహుల్ తెలిపారు. అయితే కనాట్ ప్లేస్‌కు వచ్చేసరికి అన్ని దుకాణాలనూ బీజేపీ బలవంతంగా మూసివేయించిందని ఆరోపించారు. వ్యాపారులకు నష్టం ఎలా జరుగుతోందో ప్రజలు గమనించాలని అన్నారు. మరోవైపు, ఢిల్లీ ఛాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ (సీటీఐ) వ్యాపారాలపై ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. రామ్‌లీలా మైదానం చుట్టూ ఐదు కిలోమీటర్ల పరిధిలో సుమారు 3 లక్షల దుకాణాలు ఉండగా, వాటిలో 2.5 లక్షల వరకు మూతపడే అవకాశం ఉందని పేర్కొంది. ట్రాఫిక్ ఆంక్షలు, వాహనాల రాకపోకల్లో అంతరాయాల వల్ల పండగ వ్యాపారాలు దెబ్బతింటాయని తెలిపింది.

పసిడి ప్రియులకు ముందే దీపావళి..

భారీగా తగ్గిన బంగారం, వెండి ధరలు

మొదటిపేజీ తరువాయి

పండగ సీజన్ ముంగిట పసిడి కొనుగోలుదారులకు ఊహించని శుభవార్త ఇది. ధనత్రయోదశి, దీపావళి సమీపిస్తున్న వేళ బంగారం, వెండి ధరలు భారీగా పతనమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలో నెలకొన్న బలహీన ట్రెండ్‌కు అనుగుణంగా దేశీయ మార్కెట్లలోనూ శనివారం ధరలు ఒక్కసారిగా కుప్పకూలాయి. దీంతో పండగ కొనుగోళ్లకు సిద్ధమవుతున్న వారికి ఇది గొప్ప ఊరటనిచ్చే అంశంగా మారింది.హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో శనివారం ధరల పతనం తీవ్రంగా కనిపించింది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర ఏకంగా రూ.3,380 తగ్గి రూ.1,38,880కి చేరింది. అలాగే, 22 క్యారెట్ల 10 గ్రాముల ఆభరణాల బంగారం ధర రూ.3,100 క్షీణించి రూ.1,27,300 వద్ద స్థిరపడింది. బంగారం బాటలోనే వెండి కూడా పయనించింది. కిలో వెండి ధర రూ.8,000 వరకు పతనమై రూ.2 లక్షల మార్కుకు దిగివచ్చింది.దేశ రాజధాని ఢిల్లీలోనూ ఇదే పరిస్థితి కనిపించింది. 99.9 శాతం స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారం ధర రూ.3,200 తగ్గి సుమారు రూ.1.42 లక్షల స్థాయికి చేరినట్లు ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ వెల్లడించింది. ఇక వెండి ధర కిలోపై రూ.4,200 తగ్గి రూ.1.86 లక్షల నుంచి రూ.1.90 లక్షల మధ్యకు పడిపోయింది. ఇది దాదాపు 11 నెలల కనిష్ఠ స్థాయి కావడం గమనార్హం.పతనానికి కారణాలివే..ఈ భారీ తగ్గుదలకు పలు జాతీయ, అంతర్జాతీయ కారణాలు దోహదం చేశాయి. పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల కారణంగా ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 110 డాలర్ల ఎగువన ట్రేడ్ అవుతున్నాయి. దీనికి తోడు ద్రవ్యోల్బణ భయాలు, అమెరికా ఫెడరల్ రిజర్వ్, యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ వడ్డీ రేట్లను ఇప్పట్లో తగ్గించకపోవచ్చన్న అంచనాలు బలపడ్డాయి. మరోవైపు, ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) బూమ్ ముగిసిందనే ఆందోళనలతో టెక్నాలజీ షేర్లు పతనం కావడంతో, ఇన్వెస్టర్లు నష్టాల భర్తీ కోసం బంగారం, వెండిలో తమ పెట్టుబడులను అమ్మి నగదుగా మార్చుకుంటున్నారు. చైనా, భారత్‌లో డిమాండ్ మందగించడం కూడా ధరలపై ప్రభావం చూపింది.కొనుగోలుదారులకు మంచి అవకాశంధరలు మరింత తగ్గుతాయేమోనని కొంతమంది కొనుగోలుదారులు వేచిచూస్తున్నారని ఆభరణాల వ్యాపారులు చెబుతున్నారు. అయితే, నవంబర్ 6న ధనత్రయోదశి ఉన్న నేపథ్యంలో పండగ కొనుగోళ్లు ఊపందుకుంటాయని విశ్లేషకులు భావిస్తున్నారు. అక్టోబర్ 31 నాటి భారీ పతనం తర్వాత ఆదివారం మార్కెట్ కొంత స్థిరంగా కనబడుతోంది. కొనుగోలుదారులు స్థానిక నగల దుకాణాల్లో తాజా ధరలు, మేకింగ్ ఛార్జీలు, జీఎస్టీ వంటి వివరాలు తెలుసుకుని నిర్ణయం తీసుకోవడం మంచిది. నగరాలు, జ్యువెలర్లను బట్టి ధరల్లో స్వల్ప తేడాలు ఉండే అవకాశం ఉంది.

పులివెందులలో ఈ పరిస్థితికి జగనే కారణం: నారా లోకేశ్

మొదటిపేజీ తరువాయి

పులివెందులలో ప్రస్తుతం నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులకు, శాంతిభద్రతల సమస్యకు జగనే పూర్తి కారణమని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆరోపించారు. ప్రజాప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను అత్యంత పారదర్శకంగా, ప్రజాస్వామ్యయుతంగా నిర్వహిస్తుంటే, జగన్ ఓటమి భయంతో స్వయంగా పులివెందులకు వచ్చి అశాంతిని సృష్టిస్తున్నారని ఆయన విమర్శించారు. బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాప్తాడు బాలికను పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పులివెందులలో ప్రతి వార్డునూ ఏకగ్రీవం చేసిన జగన్ రెడ్డి, ఇప్పుడు ప్రజాస్వామ్యం గురించి నీతులు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని లోకేశ్ ఎద్దేవా చేశారు. "గత ఎన్నికల్లో పులివెందులలో ఒక్కరైనా నామినేషన్ వేయగలిగారా? కనీసం పోటీ చేసే ధైర్యం ఎవరికైనా ఉండేదా? అని ప్రజలు ప్రశ్నించాలి. ఆనాడు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి, ఇప్పుడు మేం స్వేచ్ఛగా ఎన్నికలు నిర్వహిస్తుంటే నీతులు చెబుతున్నారు. మా ప్రభుత్వంలో అభ్యర్థులు స్వేచ్ఛగా నామినేషన్ వేసేందుకు పోలీసు భద్రత కల్పించాం. అందుకే పులివెందులలో కూడా నామినేషన్లు దాఖలయ్యాయి. ఇది ఓర్వలేకే జగన్ స్వయంగా రంగంలోకి దిగారు" అని లోకేశ్ అన్నారు.పులివెందులలో వ్యూహాత్మకంగా అల్లర్లు సృష్టిస్తున్నారని లోకేశ్ ఆరోపించారు. "ఆదివారం మధ్యాహ్నం బెంగళూరు నుంచి ప్రత్యేకంగా పులివెందులకు వచ్చి సమస్యలు సృష్టించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండగా ర్యాలీ నిర్వహించారు. కార్యకర్తలను రెచ్చగొట్టి, వాహనాలను తగులబెట్టించి, ఆ నిందను మా ప్రభుత్వంపై వేస్తున్నారు. గొడవలు సృష్టించిన వెంటనే హెలికాప్టర్‌లో తిరిగి బెంగళూరు వెళ్లిపోయి, జాతీయ మీడియాను పిలిచి తామే బాధితులమని నాటకాలాడుతున్నారు" అని లోకేశ్ విమర్శించారు.రాష్ట్రంలో ఇచ్ఛాపురం నుంచి కుప్పం వరకు స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయని, ఇటీవల విశాఖ, కడప నగరాల్లో కూడా ఎలాంటి సమస్య తలెత్తలేదని లోకేశ్ గుర్తుచేశారు. "అలాంటప్పుడు కేవలం పులివెందులలోనే ఎందుకు సమస్యలు వస్తున్నాయి? దీనికి జగన్ రెడ్డి వైఖరే ఏకైక కారణం. తన కంచుకోటలో ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేయడానికి ముందుకు రావడాన్ని ఆయన జీర్ణించుకోలేకపోతున్నారు" అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై తమకు, తమ ప్రభుత్వానికి పూర్తి విశ్వాసం ఉందని, ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా పూర్తి చేస్తామని లోకేశ్ స్పష్టం చేశారు. పులివెందులలో చోటుచేసుకుంటున్న ప్రతి ఘటన వెనుక జగన్ రెడ్డి ప్రమేయం ఉందని ఆయన పునరుద్ఘాటించారు.

ప్రజావీక్షణం
దినపత్రిక
GENERAL NEWS
02 సోమవారం నవంబర్ 2026
3
www.prajaveekshanam.in

గండిగూడెంలో వినూత్న ప్రచార శైలి..



కుట్టు మిషన్‌పై కూర్చొని టైలరింగ్ చేస్తూ కార్మికుల కష్టాలు తెలుసుకున్న టి. నర్సాపురం ఎంపీటీసీ-2 అభ్యర్థి శీలం వెంకటేశ్వరరావు!

గండిగూడెం, నవంబర్ 1 (ప్రజా వీక్షణం):

స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో అభ్యర్థులు విభిన్న రీతుల్లో ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. అయితే,ఏలూరు జిల్లాలోని పోలవరం నియోజకవర్గం పరిధిలోని టి. నర్సాపురం మండలంలోని గండిగూడెం గ్రామంలో ఆదివారం నాడు కూటమి నాయకులు ఆధ్వర్యంలో గడప గడప కార్యక్రమంలో భాగంగా టి. నర్సాపురం తెలుగుదేశం ఎంపీటీసీ-2 అభ్యర్థిగా పోటీ చేస్తున్న శీలం వెంకటేశ్వరరావు మాత్రం అందరికంటే భిన్నంగా, పూర్తిగా వినూత్నమైన శైలిలో ప్రచారం నిర్వహించి అందరి దృష్టిని ఆకర్షించారు. కేవలం కరపత్రాలు పంచడం, ఓట్లు అడగడంతో సరిపెట్టకుండా.. నేరుగా కార్మికుల దైనందిన జీవితంలోకి, వారి వృత్తిలోకి అడుగుపెట్టారు.

గ్రామంలోని ఒక సాధారణ టైలరింగ్ షాపునకు వెళ్లిన ఆయన, అక్కడ క్షణం కూడా ఆలోచించకుండా నేరుగా కుట్టు మిషన్‌పై కూర్చున్నారు. స్వయంగా టైలరింగ్ చేస్తూ కార్మికులు పడుతున్న శ్రమను, వారి కష్టనష్టాలను దగ్గరుండి అనుభవపూర్వకంగా పరిశీలించారు. షాపులోని కార్మికులతో కాసేపు ముచ్చటించి, వారి వృత్తిపరమైన సమస్యలు, ఉపాధి అవకాశాల గురించి ఆరా తీశారు. అభ్యర్థే స్వయంగా తమ కుట్టు మిషన్ వద్ద కూర్చుని కష్టాలు తెలుసుకోవడంతో ఆ ప్రాంత కార్మికులు, స్థానికులు ఆయన సామాజిక దృక్పథాన్ని ఎంతో అభినందించారు.ఈ సందర్భంగా కార్మికులను, స్థానికులను ఉద్దేశించి శీలం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. శ్రమను నమ్ముకుని జీవిస్తున్న చేతివృత్తుల వారిని ఆర్థికంగా నిలబెట్టడంలో రాష్ట్ర కూటమి ప్రభుత్వం సంపూర్ణ చిత్తశుద్ధితో అడుగులు వేస్తోందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వాల హయాంలో చేతివృత్తుల వారు పడిన ఇబ్బందులను గుర్తుచేస్తూ.. నేడు కూటమి పాలనలో వారికి తగిన గౌరవం, భరోసా దక్కుతున్నాయని అన్నారు. “గతంలో ఎన్నడూ లేని విధంగా చేతివృత్తుల వారికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పలు విప్లవాత్మక పథకాలను అమలు చేస్తోంది. చేతివృత్తులను ప్రోత్సహిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతోంది” అని ఆయన కొనియాడారు.కూటమి ప్రభుత్వం చేతివృత్తుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు ప్రజలకు వివరించారు. ముఖ్యంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ‘ఆదరణ 2.0’ పథకం ద్వారా చేతివృత్తుల వారికి అందుతున్న లబ్ధిని ప్రస్తావిస్తూ... ఆదరణ 2.0 పథకం ద్వారా ఆర్థిక సాయం: టైలర్లు, కంసాలి, వడ్రంగి, కుమ్మరి తదితర కులవృత్తులు, చేతివృత్తుల వారికి వారి వృత్తిని ఆధునీకరించుకునేందుకు పనిముట్లు కొనుగోలు చేయడానికి రూ. లక్ష వరకు ఆర్థిక సాయం అందిస్తున్నారు. అలాగే సొంత పరిశ్రమల ఏర్పాటుకు రూ. 10 లక్షల వరకు భారీ మొత్తంలో సాయం అందజేస్తున్నారు. ఉచిత విద్యుత్ సౌకర్యం: చేనేత రంగానికి మరియు నాయీ బ్రాహ్మణ సెలూన్లకు ప్రభుత్వం అండగా నిలుస్తూ ప్రతి నెలా 200 యూనిట్ల చొప్పున ఉచిత విద్యుత్‌ను సరఫరా చేస్తోంది. సబ్సిడీల వరద : చేతివృత్తుల వారికి మరింత మేలు జరిగేలా ఆధునిక పనిముట్ల కొనుగోలుపై ఏకంగా 90% వరకు సబ్సిడీ ఇస్తుండగా, నేతన్నలకు ఊతమిచ్చేందుకు నూలుపై 15% సబ్సిడీని అమలు చేస్తోంది.ప్రభుత్వం అమలు చేస్తున్న ఇలాంటి అద్భుతమైన, ప్రజోపయోగకరమైన సంక్షేమ పథకాలు భవిష్యత్తులోనూ ఎటువంటి అడ్డంకులు లేకుండా నిరంతరం కొనసాగాలంటే.. రాబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. గండిగూడెం గ్రామాన్ని అన్ని రంగాల్లోనూ ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన ప్రధాన ధ్యేయమని, ప్రతి కార్యకర్తకు, ప్రతి కార్మికుడికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున అభిమానులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

బంబార గ్రామంలో కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటు...

ప్రజా సౌకర్యమే లక్ష్యంగా విద్యుత్ సమస్యలకు పరిష్కారం....

సిర్పూర్ కాగజ్ నగర్ ప్రతినిధి: నవంబర్ 01 (ప్రజావీక్షణం న్యూస్)



కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం బంబార గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీలో చర్చి నుంచి మేడీ శంకర్ ఇంటి వరకు ప్రజల సౌకర్యార్థం కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. గతంలో ఉన్న విద్యుత్ స్తంభాలు ఇళ్లకు సమీపంలో ఉండటంతో స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని పాత విద్యుత్ స్తంభాలను తొలగించి, వాటి స్థానంలో కొత్త స్తంభాలను ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ బెండారే కృష్ణాజీ ఆధ్వర్యంలో ఈ పనులు చేపట్టారు. గ్రామ ప్రజలకు మెరుగైన విద్యుత్, వీధి దీపాల సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.

ప్రజాస్వామ్య పండుగలో కుటుంబ సమేతంగా ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

నందిగామ నవంబర్ 01 (ప్రజా వీక్షణం)

నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ అభ్యర్థులకు ఓటు వేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య. నందిగామ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కుటుంబ సభ్యులతో కలిసి నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రానికి చేరుకుని తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అభ్యర్థితో పాటు కౌన్సిలర్ అభ్యర్థికి తన ఓటు వేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును బాధ్యతాయుతంగా వినియోగించుకోవడం ప్రజాస్వామ్య బలోపేతానికి దోహదపడుతుందని ఈ సందర్భంగా ప్రస్తావించారు.ఎన్నికల ప్రక్రియలో ప్రజల భాగస్వామ్యం ప్రజాస్వామ్యానికి పునాది అని, ప్రతి ఓటు స్థానిక పాలనలో ప్రజల అభిప్రాయాన్ని ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు.కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గారు, నందిగామ మున్సిపల్ ఎన్నికలలో తన ప్రజాస్వామ్య బాధ్యతను నిర్వర్తించారు.

భూత్పూర్‌లో జనసేన ఆత్మీయ సమ్మేళనం..

-40 మంది కార్యకర్తల పార్టీలో చేరిక..
క్షేత్రస్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి..
-జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గుడిబండ రవి..

దేవరకద్ర నవంబర్ 1 ప్రజావిక్షణం



భూత్పూర్ మండల పదినిలోని అమిస్తాపూర్ సారిక టౌన్‌షిప్‌లో ఆదివారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు, దేవరకద్ర నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడిబండ రవి హాజరై మాట్లాడుతూ పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎవరి సొంతం కాదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు తదితర పథకాలు అందే వరకు జనసేన పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని తెలిపారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో పాటు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా జనసేన పార్టీ దేవరకద్ర పీఏసీ సభ్యులు గోపే లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.పవన్ కళ్యాణ్ గారు సినీ కథానాయకుడి నుంచి రాజకీయ నాయకుడిగా ఎదిగారని, ఆయన అభిమానులు కూడా కార్యకర్తలుగా మారి పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేస్తూ పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజలకు వివరించాలని కోరారు. ఎలాంటి స్వార్థం లేకుండా ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తున్న పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో నడవడం తన అదృష్టమని, గుడిబండ రవన్న ఆధ్వర్యంలో పార్టీ బలోపేతం కోసం 24 గంటలు పనిచేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు.

అనంతరం భూత్పూర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు 40 మంది కార్యకర్తలు జనసేన పార్టీలో చేరారు. వారికి పార్టీ నాయకులు ఆహ్వానం పలికారు.

పార్టీలో చేరిన కార్యకర్తలు: శేఖర్, టీ. మైబు, రాజు, నాగరాజు, సయ్యద్, కుమార్, మహేష్, చంద్రశేఖర్, నర్సింహులు, బలరాజ్, గోకర్ణ, కేశవులు, శ్రీనివాసులు, శివ, రఘు, పరషూ రములు, తమన్, చెన్నయ్య, వెంకటేష్, రామ్, యాదయ్య, రమేశ్, కళ్యాణ్, జీవన్, ఆంజనేయులు, పవన్, హరీశ్, రాములు, కృష్ణ, నరసింహ, స్వామి , అంజి, పర్వతాలు, శివాజి, ఆనంద్, రఘు, వెంకీ, శ్రీరామ్, సీను, రాజకుమార్ తదితరులు.

ఈ కార్యక్రమంలో అమిస్తాపూర్ నాయకులు జి. రామస్వామి, దేవరకద్ర నియోజకవర్గ నాయకులు చంద్రశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.







ఒకటో వార్డు జనసేన కౌన్సిలర్ అభ్యర్థి రేసులో గోగన ఆదిశేషు

బాపట్ల : నవంబర్ 1 (ప్రజా వీక్షణం)



బాపట్ల నియోజకవర్గంలో జనసేన పార్టీ కోసం ఎప్పటి నుంచో పనిచేస్తూ, పార్టీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న జనసేన పార్టీ దివ్యాంగుల సంఘం నాయకుడు గోగన ఆదిశేషు తాజాగా వార్డు కౌన్సిలర్ అభ్యర్థి రేసులో నిలిచారు.

బాపట్ల పట్టణంలోని కొండుబోట్లవారిపాలెం 1వ వార్డు నుంచి జనసేన పార్టీ తరఫున కౌన్సిలర్ అభ్యర్థిగా గోగన ఆదిశేషు పేరు ఎక్కువగా వినిపిస్తుంది.చూడాలి రాజకీయం మలుపు ఎలా ఉంటుంది అనేది.

ప్రజావీక్షణం
దినపత్రిక

నందిగామలో ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

నందిగామ, నవంబర్ 01 (ప్రజా వీక్షణం)

నందిగామ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా స్థానిక శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదివారం నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (గ్రూ)లోని పోలింగ్ కేంద్రంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి శాఖమూరి వంశీధర్, స్వర్ణతలలతో కలిసి వచ్చి ఆమె ఓటు వేశారు. అనంతరం పోలింగ్ కేంద్రంలో జరుగుతున్న ఎన్నికల నిర్వహణ తీరును, ఓటర్ల సౌకర్యార్థం కల్పించిన వసతులను ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియ అంతా అత్యంత ప్రశాంతంగా, పారదర్శకంగా జరగాలని, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని విధుల్లో ఉన్న అధికారులకు ఆమె పలు సూచనలు చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైందని, పతి ఒక్కరూ బాధ్యతగా తమ ఓటును వినియోగించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.



నందిగామ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన డీసీపీ లక్ష్మీనారాయణ

నందిగామ, నవంబర్ 1 (ప్రజా వీక్షణం)

నందిగామ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎన్టీఆర్ జిల్లా డీసీపీ లక్ష్మీనారాయణ నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు చేపట్టిన బందోబస్తును పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా విధుల్లో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చేసిన ఏర్పాట్లను, క్యూలైన్ల నిర్వహణను పరిశీలించారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని పోలీసు సిబ్బందికి సూచించారు.



రైలు కింద పడి ఒక వ్యక్తి మృతి..

దేవరకద్ర నవంబర్ 1 ప్రజావిక్షణం



రైలు కింద పడి ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన దేవరకద్ర, కొకుంట్ల, రైల్వే స్టేషన్ల మధ్యలో ఆదివారం ఉదయం చోటుచేసుకున్నదని పోలీసులుతెలిపారు. పోలీసుల కథనం ప్రకారం సంఘటన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.

ముందు ఒక గుర్తు తెలియని మధు సుధన్ అనే వ్యక్తి , వయస్సు అందాజ 19-20 సంవత్సరాలు గల వ్యక్తి దేవరకద్ర - కొకుంట్ల రైల్వే స్టేషన్ ల మధ్య కేమ్ నొ 139/15-16 వద్ద ఏదో కారణంచేత రైలు పట్టాలు దాటుతుండగా గాని లేదా ఏదో కారణంచేత రైలు క్రింద పడి అక్కడికక్కడే చనిపోయినాడు. మృతుడు తెలుపు మరియు నలుపు ఫుల్ షర్ట్ మరియు బూడిద రంగు జీన్స్ ప్యాంట్ ధరించి వున్నాడు,మృతుడి దగ్గర ఒక సుసైడ్ నోట్ లభించినది. అందులో తన పేరు కే, మధుసూదన్ అని, తన బాబాయ్ పేరు అశోక్ అని వ్రాసి వున్నది. కానీ తన ఊరు పేరు రాయలేదు.మృతుడు చామనచాయా రంగు కలిగి, గుండ్రటి మొహం కలిగివున్నాడు మృతుడి చేతుపై మామ్ డాడ్ అని పచ్చబొట్టు వేసుకొని వున్నది. మృతదేహాని మహబూబ్నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో భద్రపరచడం జరిగింది.గుర్తుపట్టినవారు క్రింద ఇచ్చిన ఫోన్ కు సమాచారం ఇవ్వాలని రైల్వే ఎస్ఐ మహబూబ్నగర్ సూచించారు.8712658597 ఈ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని పోలీసులు తెలిపారు.

పోలవరం నియోజకవర్గంలో వైసిపికి భారీ ఎదురుదెబ్బ..

రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు సమక్షణంలో టీడీపీలోకి వలసల ప్రవాహం!

-సైకిల్' ఎక్కిన రాజానగరం వైసిపి నేతలు..

-టీడీపీలోకి ఘనంగా చేరికలు

బుట్టాయగూడెం, నవంబర్ 1 (ప్రజా వీక్షణం)

పోలవరం నియోజకవర్గంలో రాజకీయం పరిణామాలు రోజు రోజుకు మారుతున్నాయి. అధికార తెలుగుదేశం పార్టీ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు కీలక నేతలు ఆ పార్టీని వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. బుట్టాయగూడెం మండలం రాజానగరం పంచాయతీ, పాత రాజానగరం గ్రామానికి చెందిన సుమారు 15 మంది వైసిపి నాయకులు వైసిపిని వీడి కండువా మార్చారు.బుట్టాయగూడెం మండల పార్టీ అధ్యక్షులు మొగపర్తి సోంబాబు అధ్యక్షతన బుసరాజుపల్లిలోని టీడీపీ నియోజకవర్గ క్యాంప్ కార్యాలయంలో ఈ చేరికల కార్యక్రమం అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో జరిగింది.ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ బొరగం శ్రీనివాసులు మరియు తెలుగు యువత నాయకులు మొగపర్తి పవన్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. వారి సమక్షంలో వైసిపి నేతలు అధికారికంగా టీడీపీలో చేరారు. పార్టీలోకి కొత్తగా అడుగుపెట్టిన ప్రతి ఒక్క నాయకునికి, కార్యకర్తకు బొరగం శ్రీనివాసులు పసుపు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కార్యాలయం 'జై తెలుగుదేశం' నినాదాలతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో పాత రాజానగరం గ్రామానికి చెందిన పలువురు యువకులు, ప్రముఖ వైసిపి నాయకులు టీడీపీ కుటుంబంలోకి అడుగుపెట్టారు. చేరిన వారిలో ముఖ్యులు:వెట్టి సురేష్,వెట్టి వెంకటేశ్వరావు,వెట్టి రామకృష్ణ,వెట్టి గంగరాజు,వెట్టి పెద్ద గంగరాజు,సోయం వెంకటేష్,వెట్టి నాగేశ్వరావు,కూరం సింగరాజు,వెట్టి కన్నపరాజు,మిడియం వీరస్వామి మరియు ఇతర సభ్యులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి అందరూ టీడీపీ వైపు చూస్తున్నారని, రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్తా సైనికులా పనిచేయాలని పిలుపునిచ్చారు. కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి తగిన గుర్తింపు, గౌరవం ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన సభ్యులకు అభినందనలు తెలిపారు.



బాలానగర్ టీడబ్ల్యూజేఎఫ్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక



- ముఖ్య సలహాదారుగా బనగిరి గోవర్ధన్ రెడ్డి, మండల కన్వీనర్‌గా చింత నర్సింగ్ రావు ఏకగ్రీవ ఎన్నిక

- జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తాం: రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్

బోయిన్‌పల్లి, నవంబర్ 1 (ప్రజా వీక్షణం):

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా పరిధిలోని బాలానగర్ మండల నూతన కార్యవర్గాన్ని నవంబర్ 1న ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, వృత్తిపరమైన సమస్యల పరిష్కారం, సంక్షేమ కార్యక్రమాలను లక్ష్యంగా చేసుకొని నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసినట్లు ఫెడరేషన్ నాయకులు ప్రకటించారు. ఈ మేరకు టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి గడ్డమీది అశోక్, కూకట్‌పల్లి నియోజకవర్గ అధ్యక్షుడు ఎర్ర యాకయ్య సంయుక్తంగా ప్రకటన విడుదల చేశారు. బాలానగర్ మండల నూతన కమిటీకి ముఖ్య సలహాదారుగా 'నవతెలంగాణ' సీనియర్ పాత్రికేయులు బనగిరి గోవర్ధన్ రెడ్డిని, మండల కన్వీనర్‌గా చింత నర్సింగ్ రావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వెల్లడించారు. వీరితోపాటు మండల పరిధిలోని పలువురు సీనియర్ పాత్రికేయులకు నూతన కార్యవర్గంలో బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ మాట్లాడుతూ, పాత్రికేయుల హక్కుల సాధనతోపాటు వారి సంక్షేమం, భద్రత, వృత్తిపరమైన గౌరవాన్ని కాపాడటమే ఫెడరేషన్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న విలేకరులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి సంఘం తరఫున నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. అర్హులైన పాత్రికేయులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయడం, ఆరోగ్య భద్రత, ఇళ్ల స్థలాలు, అక్రిడిటేషన్, గుర్తింపు కార్డులు, ఇతర వృత్తిపరమైన సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.అలాగే మండల స్థాయిలో పాత్రికేయులందరినీ సమన్వయం చేసుకుంటూ ఐక్యతతో ముందుకు సాగాలని, జర్నలిస్టుల సమస్యలపై ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించి పరిష్కార మార్గాలను అన్వేషించాలని నూతన కార్యవర్గానికి సూచించారు. నూతనంగా ఎన్నికైన ముఖ్య సలహాదారు బనగిరి గోవర్ధన్ రెడ్డి, కన్వీనర్ చింత నర్సింగ్ రావులకు పలువురు పాత్రికేయులు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. జర్నలిస్టుల ఐక్యతను మరింత బలోపేతం చేస్తూ, వారి హక్కులు, సంక్షేమం కోసం నూతన కార్యవర్గం చిత్తశుద్ధితో పనిచేయాలని ఆకాంక్షించారు.

నేడు అంగన్వాడీల మహాధర్నాను జయప్రదం చేయండి.!!

సీఎం రేవంత్ రెడ్డి అంగన్వా డీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

అంగన్వాడీ టీచర్లకు కనీస వేతనం రూ.18 వేలు,హెల్ప ర్లకు రూ.10 వేలు అమలు చేయాలి

బిఎల్ఓ డ్యూటీలను తక్షణమే రద్దు చేయాలి

టీచర్లు,హెల్పర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

కారేపల్లి మండల ఏఐటీయుసి యూనియన్ నాయకురాలు కె.లక్ష్మి


కారేపల్లి,నవంబర్ 1 (ప్రజా వీక్షణం):

సీఎం రేవంత్ రెడ్డి అంగన్వాడీలకు ఇచ్చిన హామీ లను తక్షణమే అమలు చేయా లని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసి యేషన్ (ఏఐటియుసి) కారేపల్లి మండల సీనియర్ నాయకురా లు కె.లక్ష్మి డిమాండ్ చేశారు. ఆదివారం కారేపల్లి మండలం, గిద్దవారిగూడెంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. అంగన్వాడీలకు ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ రెడ్డి కనీస వేతనం టీచర్లకు రూ.18,000 వేలు,హెల్పర్లకు రూ.10 000 వేలు అమలు చేస్తామని హామీ ఇచ్చి నేటి వరకు అమలు చేయకపోవడం బాధాకరం అన్నారు.ప్రభుత్వం హామీ ఇచ్చి మూడేళ్లు కావస్తున్న నాటి నుండి నేటి వరకు అమలు కాకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీ టీచర్లకు బిఎల్ఓ డ్యూటీలను వెంటనే రద్దు చేయాలని,టీచర్లు,హెల్పర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిం చాలని,పిఎఫ్,హెల్త్ కార్డ్స్, భీమా రూ.25 లక్షలు ఇవ్వాలని కోరారు.పెండింగ్ బకాయిలను వెంటనే అందించాలని కోరారు. ఐసిడిఎస్ ను రెగ్యులరైజ్ చేయాలని,టీచర్లకు,హెల్పర్లకు ప్రతినెల 1వ,తేదీన వేతనాలు అందించి ఆదుకోవాలని కోరా రు.రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.10,00,00 లక్షల రూపాయ లను అందించాలని,పెండింగ్ లో ఉన్న టిఏ,డిఏలను మంజూరు చేయాలని కోరారు.ప్రీ ప్రైమరి పాఠశాలలు రద్దు చేయాలని,గ్రేడ్-2 సూపర్వైజర్ పోస్టులకు నోటిఫికేషన్ విడుద ల చేయాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న ఇంటి అద్దెలు,గ్యాస్ బిల్స్, ఆరోగ్యలక్ష్మి,ఈవెంట్స్ బిల్స్ అందించాలని కోరారు. డ్యూటీలో కానీ,ఆరోగ్య సమస్య లతో ఉద్యోగం కోల్పోయిన వారి కుటుంబంలో తక్షణమే ఉద్యోగం కల్పించాలని కోరారు. అంగ న్వాడీ కేంద్రాలకు ప్రభుత్వం టాయిలెట్స్, త్రాగునీరు,విద్యుత్ సౌకర్యం తక్షణమే కల్పిం చాలని తెలిపా రు.రిటైర్డ్ అయిన వారికి ఇవ్వా ల్సిన బెనిఫిట్స్ అందించాలన్నారు. అంగ న్వాడీల సమస్యల సాధనకై నవంబర్ 2న, నిర్వహించనున్న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట మహా ధర్నాను విజయవంతం చేయాలని ఆమె పిలుపుని చ్చారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు,హెల్పర్లు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కె.లక్ష్మి కోరారు.ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

ప్రజావీక్షణం
దినపత్రిక
GENERAL NEWS
02 సోమవారం నవంబర్ 2026
5
www.prajaveekshanam.in

కొయ్యలగూడెంలో హోరెత్తిన వైయస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం..

భారీ మెజారిటీతో అభ్యర్థులను గెలిపించాలని పిలుపు!



ప్రజా సంక్షేమం, గ్రామాల అభివృద్ధే మన ధ్యేయం: పోలవరం వైస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు

కొయ్యలగూడెం:సెప్టెంబర్ 01(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం పరిధిలోని కొయ్యలగూడెం మండలంలో జరుగుతున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రచార సభ అత్యంత ఉత్సాహంగా, ఘనంగా నిర్వహించబడింది. ఈ ప్రతిష్టాత్మక ప్రచార కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గ వైస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు ముఖ్య అతిథిగా విచ్చేసి, ప్రజలనుద్దేశించి శక్తివంతమైన ప్రసంగం చేశారు. స్థానిక ప్రజలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో సభ ప్రాంగణం అంతా సందడిగా మారింది. ఈ సందర్భంగా తెల్లం బాలరాజు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై పోరాడాలన్నా, గ్రామాలు అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందాలన్నా స్థానిక సంస్థల ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు ఎంతో అవసరమని తెలిపారు.అలాగే ప్రతి ఓటూ ఎంతో విలువైనదని, అది మన గ్రామాల భవిష్యత్తును,అభివృద్ధిని నిర్ణయిస్తుందని మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పేర్కొన్నారు. జడ్పీటీసీ మరియు ఎంపీటీసీ స్థానాల్లో పోటీ చేస్తున్న వైయస్సార్‌సీపీ అభ్యర్థులకు అమూల్యమైన ఓట్లు వేసి, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు.ప్రజల పక్షాన నిలబడి పోరాడే వైయస్సార్‌సీపీకి అండగా నిలవాలని, గుర్తుంచుకోవాల్సిన ఒకే ఒక్క గుర్తు 'ఫ్యాన్ గుర్తు' అని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఘన విజయం సాధింపజేయాలని పిలుపునిచ్చారు.అంతేకాకుండా పార్టీ శ్రేణులను ఉత్సాహపరుస్తూ.. నాయకులు, కార్యకర్తలు, అభిమానులందరూ భుజం భుజం కలిపి ఐక్యంగా పనిచేయాలని సూచించారు. ప్రతి ఇంటికీ వ్యక్తిగతంగా వెళ్లి, పార్టీ విధానాలను, అభ్యర్థుల సేవా భావాన్ని ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు.
ఈ ఎన్నికల ప్రచార సభలో స్థానిక వైయస్సార్‌సీపీ నాయకులు, మద్దతుదారులు, కార్యకర్తలు, అభిమానులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

జై వాసవి. జై జై వాసవి

-ఆర్యవైశ్య సంఘం. నందిగామ.పేద ఆర్యవైశ్యుల్లోని 10 కుటుంబాలకు

-దాత సహాయంతో ఉచిత పెన్షన్ పంపిణీ.

నందిగామ. నవంబర్.01(ప్రజా వీక్షణం)

వాసవీ వృధ్యాప్య పెన్షన్స్.నందిగామ లో 'నవంబర్' నెల (71 వ నెల)వాసవీ వృధ్యాప్య పెన్షన్స్. పంపిణీ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో .
కార్యక్రమ నిర్వాహకులు,సమాజ సేవకులు పారేపల్లి సాయిబాబు నేతృత్వంలో ఈరోజు ఈ కార్యక్రమం జరిగింది.ఒక్కో కుటుంబానికి 750:00 చొప్పున 10 నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలకు రూ 7,500-00 పంపిణీ జరిగింది.వితరణ చేసినవారు: స్వర్గీయ చిలకల నాగేశ్వరరావు. సామ్రాజ్యం లను స్మరించుకుంటూ.. వారి కుమారుడు:చిలకల రవికుమార్ కోడలు: శ్రీమతి రమణ వారి పెద్ద కుమారుడు:చిలకల సతీష్ కుమార్ పెద్ద కోడలు: శ్రీమతి పద్మ చిరంజీవులు:నాగ చరణ్ తేజ - గోపీచంద్ చిన్న కుమారుడు:చిలకల అనిల్ కుమార్ చిన్న కోడలు:శ్రీమతి సువర్ణరేఖ కుమార్తె:పల్లవి కుమారుడు:రోహిత్ సౌజన్యంతో. నాగ చరణ్ తేజ చేతుల మీదుగా పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు పబ్బతి జనార్దనరావు, తూములూరి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు








ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలి


పెదతాడేపల్లి, నందమూరులో విస్తృత ప్రచారం నిర్వహించిన వడ్డీ రఘురాం నాయుడు

తాడేపల్లిగూడెం ప్రతినిధి, నవంబర్ 1 (ప్రజా వీక్షణం)

తాడేపల్లిగూడెం మండలంలోని పెదతాడేపల్లి, నందమూరు గ్రామాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వడ్డీ రఘురాం నాయుడు ఆదివారం విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పర్యటిస్తూ స్థానిక ఓటర్లను కలిసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. తాడేపల్లిగూడెం జడ్పీటీసీ అభ్యర్థి సబ్బితి చిన్నమ్మ, ఎంపీటీసీ అభ్యర్థులు రేలంగి శ్రీనివాసరావు, గోపి జానీ సురేష్‌తో పాటు నందమూరు ఎంపీటీసీ అభ్యర్థి కోనేటి పుష్పలతలను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా వడ్డీ రఘురాం నాయుడు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలు గుర్తు చేసుకోవాలన్నారు. మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ పాలన సాగించారని, ఆయన ప్రవేశపెట్టిన పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, పెరిగిన ధరలతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వానికి చరమ గీతం పాడే సమయం ఆసన్నమైందని తెలిపారు. ఓడిపోతామని భయంతో రాష్ట్రంలోనే పలు ప్రాంతాల్లో వైఎస్ఆర్‌సిపి అభ్యర్థులను నామినేషన్ వేయకుండా టిడిపి నేతలు అడ్డుకున్నారని ఆరోపించారు. నవంబర్ 5న నిర్వహించనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకుని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి గ్రామాల అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి మద్దతు పలకాలని వడ్డీ రఘురాం నాయుడు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు







వార్డుల రిజర్వేషన్లకు గ్రీన్ సిగ్నల్

-బాపట్ల మున్సిపాలిటీలో 44 వార్డులకు కేటగిరీల వారీగా రిజర్వేషన్లు ఖరారు

-ఎన్నికల సన్నాహక చర్యలు వేగవంతం

-మున్సిపల్ కమిషనర్ మామిళ్లపల్లి హాసిని



బాపట్ల : నవంబర్ 01 (ప్రజా వీక్షణం)

బాపట్ల మున్సిపాలిటీలో రాబోయే మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి మున్సిపల్ యంత్రాంగం సన్నాహక చర్యలను వేగవంతం చేస్తోంది. ఎన్నికల ప్రక్రియలో భాగంగా మున్సిపాలిటీలోని మొత్తం 44 వార్డులకు సంబంధించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, అన్‌రిజర్వ్డ్ కేటగిరీల వారీగా రిజర్వేషన్లను ఖరారు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ మామిళ్లపల్లి. హాసిని గారు తెలిపారు. వార్డుల వారీగా ఓటర్ల వివరాలను పరిశీలించి, ఆయా కేటగిరీలకు అనుగుణంగా రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియ చేపట్టినట్లు ఆమె వెల్లడించారు. రాబోయే ఎన్నికల నిర్వహణకు సంబంధించి అవసరమైన ముందస్తు ఏర్పాట్లను మున్సిపల్ అధికారులు సమన్వయంతో చేపడుతున్నారని తెలిపారు.
వార్డుల వారీగా రిజర్వేషన్ల వివరాలు


కేటగిరీ	రిజర్వేషన్	వార్డుల సంఖ్య	వార్డుల వివరాలు
ఎస్టీ	జనరల్	1	34
ఎస్టీ	మహిళ	1	37
ఎస్సీ	జనరల్	4	4, 24, 42, 44
ఎస్సీ	మహిళ	4	16, 17, 25, 35
బీసీ	జనరల్	6	5, 6, 7, 18, 38, 39
బీసీ	మహిళ	6	2, 3, 26, 32, 40, 43
అన్‌రిజర్వ్డ్	జనరల్	11	1, 9, 10, 11, 12, 14, 20, 28, 31, 33, 41
అన్‌రిజర్వ్డ్	మహిళ	11	8, 13, 15, 19, 21, 22, 23, 27, 29, 30, 36
మొత్తం		44	

ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లుఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మామిళ్లపల్లి హాసిని మాట్లాడుతూ, బాపట్ల మున్సిపాలిటీలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి అవసరమైన అన్ని ముందస్తు చర్యలను ప్రణాళికాబద్ధంగా చేపడుతున్నట్లు తెలిపారు. వార్డుల వారీగా రిజర్వేషన్ల ఖరారు ఎన్నికల సన్నాహక ప్రక్రియలో కీలకమైన అంశమని పేర్కొన్నారు.ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు ఓటర్ల జాబితాల పరిశీలన, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, వార్డుల పరిధుల నిర్ధారణ, ఎన్నికల విధుల నిర్వహణ తదితర అంశాలపై సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసే మార్గదర్శకాలు, ఆదేశాలకు అనుగుణంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నామని, ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు మున్సిపల్ యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తుందని కమిషనర్ మామిళ్లపల్లి హాసిని తెలిపారు. బాపట్ల మున్సిపాలిటీలోని 44 వార్డులకు సంబంధించి రిజర్వేషన్ల ఖరారుతో రాబోయే మున్సిపల్ ఎన్నికల సన్నాహక ప్రక్రియ మరింత వేగవంతమైంది.

గ్రామగ్రామాన ఎన్డీఏ కూటమికి ప్రజాదరణ

ఎంపీటీసీ, జెడ్పీటీసీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా బాబ్జి విస్తృత ప్రచారం

తాడేపల్లిగూడెం ప్రతినిధి, నవంబర్ 1 (ప్రజా వీక్షణం)



తాడేపల్లిగూడెం మండలంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్, భవన ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డ్ చైర్మన్ వలవల మల్లిఖార్జునరావు (బాబ్జి) ఆదివారం విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అడుగడుగునా ప్రజల నుంచి ఆత్మీయ స్వాగతం, గ్రామగ్రామాన వెల్లువెత్తిన ఆదరణతో ప్రచారం ఉత్సాహభరితంగా సాగింది. పెదతాడేపల్లిలో ప్రారంభమైన ప్రచారం రామన్నగూడెం, చిన్నతాడేపల్లి, కడియద్ద, నీలాద్రిపురం, బంగారుగూడెం, వీరంపాలెం, పట్టెంపాలెం, కొమ్ముగూడెం, పుల్లయ్యగూడెం, అప్పారావుపేట, వెంకట్రావుపాలెం, గొల్లగూడెం గ్రామాల మీదుగా మోదుగుగుంట వరకు కొనసాగింది. ఆయా గ్రామాల్లో ప్రజలు నాయకులకు ఘన స్వాగతం పలుకుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. తాడేపల్లిగూడెం జడ్పిటిసి అభ్యర్థి నేకూరి కిరణ్ కుమార్ ను, ఎంపీటీసీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వలవల మల్లిఖార్జునరావు (బాబ్జి) మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన, రహదారుల అభివృద్ధి, తాగునీరు, పారిశుద్ధ్యం, రైతుల సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాలు, మహిళా సాధికారతకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేసిన తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. అడుగడుగునా ఆత్మీయ స్వాగతం పలికి తమపై ప్రేమాభిమానాలు చూపిన ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







ప్రజావీక్షణం
దినపత్రిక

ఢిల్లీలో 'ఓట్ బచావో

-- దేశ్ బచావో' కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్..



దేవరకద్ర నవంబర్ 1 ప్రజావిక్షణం

ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహిస్తున్న 'ఓట్ బచావో -- దేశ్ బచావో' కార్యక్రమంలో ఆదివారం స్థానిక దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, పాల్గొన్నారు.ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు ప్రాధాన్యత, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రజాస్వామ్య పరిరక్షణ ఆవశ్యకతను చాటిచెప్పారు.



ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సమక్షంలో పార్టీలో చేరిన నాయకులు, యువత, కార్యకర్తలు

తాడేపల్లిగూడెం ప్రతినిధి, నవంబర్ 1 (ప్రజా వీక్షణం)

తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో జనసేన పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయి. తాజాగా తాడేపల్లిగూడెం మండలంలోని మాధవరం గ్రామానికి చెందిన సుమారు 100 మంది నాయకులు, యువత, కార్యకర్తలు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ సమక్షంలో ఆదివారం జనసేన పార్టీలో చేరారు.కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పట్ల ఆకర్షితులై, బొలిశెట్టి శ్రీనివాస్ నాయకత్వంపై విశ్వాసంతో పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే జనసేన పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలు, ప్రజాసేవకు ప్రాధాన్యమిస్తూ చేపడుతున్న కార్యక్రమాలను తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ప్రతి గ్రామంలో రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేయాలని, కూటమి నాయకులతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని పిలుపునిచ్చారు.పార్టీలో నూతనంగా చేరిన నాయకులు, కార్యకర్తలు ప్రజా సమస్యల పరిష్కారానికి, గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు, గ్రామ పెద్దలు, వీర మహిళలు, యువ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అంతర్వేదిగూడెంలో పోలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆధ్వర్యంలో హోరెత్తిన కూటమి ఎన్నికల ప్రచారం!





-ఎంపీటీసీ అభ్యర్థి కొవ్వాసి మల్లేశ్వరి భారీ విజయం కోసం శ్రమదానం లాంటి ప్రచారంతో రంగంలోకి దిగిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

-ప్రజల నీరాజనాలు, అశేష జనసందోహం మధ్య అంతర్వేదిగూడెంలో జోరుగా పర్యటన.. మార్మోగిన ఎన్నికల నినాదాలు

బుట్టయిగూడెం మండలం సెప్టెంబర్ 01(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లాలోని బుట్టాయిగూడెం మండలం అంతర్వేదిగూడెం గ్రామంలో పోలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నికల ప్రచార హోరుతో, పండుగ వాతావరణంతో పూర్తిగా మార్మోగింది. కూటమి బలపరిచిన ఎంపీటీసీ అభ్యర్థి కొవ్వాసి మల్లేశ్వరిని అత్యధిక మెజారిటీతో గెలిపించడమే లక్ష్యంగా పోలవరం నియోజకవర్గ శాసనసభ్యులు (ఎమ్మెల్యే) చిర్రి బాలరాజు స్వయంగా రంగంలోకి దిగి పకడ్బందీ ప్రణాళికతో ముమ్మర ప్రచారం నిర్వహించారు. గ్రామస్తులు, యువకులు, మహిళలు, జనసేన పార్టీ శ్రేణులు, టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి నాయకులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఎమ్మెల్యేకు అపూర్వ ఘన స్వాగతం పలికారు. పూలవర్షం కురిపిస్తూ, జై కూటమి నినాదాలతో గ్రామం దద్దరిల్లింది.ఆదివారం ఉదయం గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు స్థానిక ప్రజలు బ్రహ్మరథం పట్టగా, ఆయన గ్రామంలోని ప్రతీ వీధికి, ప్రతీ గడపకూ తిరుగుతూ ప్రజలతో మమేకమయ్యారు. చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ కూటమి అభ్యర్థిని ఆశీర్వదించాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ.. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థి కొవ్వాసి మల్లేశ్వరికి కేటాయించిన 'గాజు గ్లాసు' గుర్తుపై ఓటరు మహాశయులందరూ తమ అమూల్యమైన ఓట్లను వేసి, చరిత్ర తిరగరాసేలా భారీ మెజారిటీతో గెలిపించాలని సవినయంగా విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే వెంట జనసేన, కూటమి నాయకులు, కార్యకర్తలు భారీ కాన్వాయ్ మరియు జెండాలతో ప్రచారంలో హోరెత్తించారు. ప్రచారంలో భాగంగా అంతర్వేదిగూడెంలో ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో ఎమ్మెల్యే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న విప్లవాత్మక సంక్షేమ పథకాలు, చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు కూలంకషంగా వివరించారు. ప్రజల సంక్షేమం, గ్రామాల సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి పెద్దపీట వేస్తోందని, నిధుల కొరత లేకుండా పనులు చేపడుతున్నామని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతీ ఒక్క పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ఎలాంటి అవినీతికి తావులేకుండా పారదర్శక విధానంలో అందుతున్నాయని తెలిపారు. గ్రామాలు మరింత అభివృద్ధి పథంలో, వేగంగా ముందుకు సాగాలంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపు ఎంతో అవసరమని, ప్రజలందరూ ఏకమై మద్దతు తెలపాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని స్థానిక స్థాయిలో విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఎమ్మెల్యే చిర్రి బాలరాజు స్వయంగా గ్రామంలో పర్యటించి ప్రచారం నిర్వహించడంతో అంతర్వేదిగూడెంలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. కూటమి అభ్యర్థి కొవ్వాసి మల్లేశ్వరి విజయం నల్లేరు మీద నడకలా ఖాయమని కూటమి శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. మహిళలు పెద్ద ఎత్తున వచ్చి ఎమ్మెల్యేకు సమస్యలను విన్నవించగా, వాటిని సానుకూలంగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో కూటమికి చెందిన ప్రముఖ నాయకులు పూనెం రాజా, సింగూలూరి ఏసుబాబు, పోతురాజు, కొవ్వాసు మంగరాజు, పద్మరాజు, చిరంజీవి, పున్నారావు, కేరెడ్ల నాగరాజు తదితరులు పెద్ద ఎత్తున పాలుపంచుకున్నారు. వీరితో పాటు వందలాది మంది కూటమి కార్యకర్తలు, అభిమానులు, స్థానిక యువజన సంఘాల సభ్యులు ఈ ప్రచారంలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

టి. నర్సాపురం మండలంలో జడ్పీటీసి, ఎంపీటీసి ఎన్నికల పోరులో జోరు పెంచిన వైయస్సార్సీపీ!





-జడ్పీటీసి అభ్యర్థిగా గుండె హరీషా, ఎంపీటీసి అభ్యర్థిగా కట్టం నక్షత్రంల గెలుపే లక్ష్యంగా విస్తృత ప్రచారం.

-ఫ్యాన్ గుర్తుపై ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పోలింగ్ బూత్ ఇంచార్జ్ నందిపామ శ్రీను పిలుపు

-కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు ప్రజలకు చేసిందేమిటంటూ ముఖ్యమంత్రి చంద్రబాబుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డ వైయస్సార్సీపీ శ్రేణులు.

టీ నర్సాపురం, నవంబర్ 01:(ప్రజా వీక్షణం)

టి. నర్సాపురం మండలంలో జిల్లా పరిషత్ మరియు మండల పరిషత్ ఎన్నికల రాజకీయం రసవత్తరంగా మారుతోంది. స్థానిక ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను సగర్వంగా ఎగురవేయడానికి పార్టీ నాయకులు, ఇందులో భాగంగా టి. నర్సాపురం మండల జిల్లా పరిషత్ ఎన్నికల బరిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున జడ్పీటీసి అభ్యర్థిగా గుండె హరీషా అలాగే ఎంపీటీసి అభ్యర్థిగా కట్టం నక్షత్రం బరిలో నిలిచారు. ఈ ఇద్దరు అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ వైయస్సార్సీపీ టీ నర్సాపురం మండలం పోలింగ్ బూత్ ఇంచార్జ్ నందిపామ శ్రీను ప్రచారాన్ని వేడెక్కిస్తూ తీవ్ర స్థాయిలో మాట్లాడారు.ఈ సందర్భంగా నందిపామ శ్రీను స్థానిక ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ... టి. నర్సాపురం మండల ప్రాంతమంతా సర్వతోముఖాభివృద్ధి వైయస్సార్సీపీతోనే సాధ్యమని స్పష్టం చేశారు. పేదల సంక్షేమం, గ్రామాల ప్రగతే ధ్యేయంగా ముందుకు సాగుతున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరారు. జడ్పీటీసి స్థానానికి పోటీ చేస్తున్న గుండె హరీష్యను, ఎంపీటీసి స్థానానికి పోటీ చేస్తున్న కట్టం నక్షత్రంను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరూ గుర్తుంచుకుని, రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై తమ అమూల్యమైన ఓట్లను వేసి భారీ విజయాన్ని అందించాలని పిలుపునిచ్చారు. వైయస్సార్సీపీ శ్రేణులంతా ఇంటింటికీ తిరిగి పార్టీ గత సంక్షేమ పథకాలను, అభ్యర్థుల ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని ఆయన దిశానిర్దేశం చేశారు. కేవలం ఎన్నికల ప్రచారానికే పరిమితం కాకుండా, రాష్ట్రంలో అధికారం చెలాయిస్తున్న కూటమి ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనా తీరుపై నందిపామ శ్రీను తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. చంద్రబాబు ప్రభుత్వం ఇప్పటివరకు ప్రజలకు చేసింది శూన్యమని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ప్రజలకు రకరకాల మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి నాయకులు, నేడు ఆ హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ప్రజలు నానా ఇబ్బందులు పడుతుంటే, ప్రభుత్వం పట్టించుకోకుండా కాలయాపన చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలను నీరుగారుస్తూ సామాన్యుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు. ప్రజలను మోసం చేస్తున్న చంద్రబాబు ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో వైయస్సార్సీపీ అభ్యర్థులను గెలిపించడం ద్వారా కూటమి ప్రభుత్వ మోసపూరిత పాలనకు గట్టి బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఫ్యాన్ గుర్తుకు మద్దతుగా నినాదాలు చేశారు. మండల వ్యాప్తంగా ఈ ఎన్నికల ప్రచారం ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది.

ప్రజావీక్షణం
దినపత్రిక
GENERAL NEWS
02 సోమవారం నవంబర్ 2026
7
www.prajaveekshanam.in

చిగురుమామిడి ఆర్ అండ్ ఆర్ కాలనీలో టీడీపీ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు సుడిగాలి పర్యటన

'సంక్షేమం - అభివృద్ధే మన ధ్యేయం' అంటూ ప్రతి గడపకూ వెళ్లిన బొరగం శ్రీనివాసులు.. పోటెత్తిన జనసందోహం

పోలవరం, నవంబర్ 01 (ప్రజా వీక్షణం):

పోలవరం నియోజకవర్గ రాజకీయాల్లో ఇప్పుడు సర్వత్రా ఒకే ఒక పేరు మార్మోగుతోంది.. అదే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ మరియు రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు. ఎన్నికల సమయం దగ్గరపడుతున్న కొద్దీ ఆయన అనుసరిస్తున్న వ్యూహాలు, జనంలోకి దూసుకెళ్తున్న తీరు కూటమి శ్రేణుల్లో అపారమైన ఉత్సాహాన్ని నింపుతున్నాయి. ఇందులో భాగంగానే బుట్టాయగూడెం మండలం పరిధిలోని అత్యంత కీలకమైన చిగురుమామిడి ఆర్ అండ్ ఆర్ కాలనీలో బొరగం శ్రీనివాసులు ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు అద్భుతమైన రీతిలో విస్తృత స్థాయి డోర్ టు డోర్ (ఇంటింటికీ) ప్రచారాన్ని నిర్వహించారు. అలాగే చిగురుమామిడి ఆర్ అండ్ ఆర్ కాలనీలో బొరగం శ్రీనివాసులు అడుగుపెట్టిన క్షణం నుంచే వాతావరణం ఒక్కసారిగా పండగలా మారిపోయింది. కాలనీ ప్రజలు, మహిళలు, యువకులు మరియు పెద్దలు శ్రీనివాసులుకి ఘన స్వాగతం పలికారు. కేవలం పైపైన ప్రచారం ముగించకుండా.. కాలనీలోని ప్రతి ఒక్కరి ఇంటి గడపకూ స్వయంగా వెళ్లిన బొరగం శ్రీనివాసులు, ప్రతి కుటుంబాన్ని ఆప్యాయంగా పలకరించారు. వారి ఇళ్లలో వాళ్ళలా కలిసిపోయి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. స్థానికులు ఎదుర్కొంటున్న చిన్నచిన్న సమస్యలను కూడా శ్రద్ధగా ఆలకించి, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వాటిని యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తామని బొరగం శ్రీనివాసులు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కాలనీవాసులను, అభిమానులను ఉద్దేశించి బొరగం శ్రీనివాసులు ఒక శక్తివంతమైన ప్రసంగం చేశారు. పోలవరం



నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని మాడలాలో తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ (భాజపా) కూటమి బలపరిచిన ఉమ్మడి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని ఆయన సవినయంగా అభ్యర్థించారు. రాష్ట్రంలో రాబోయే కూటమి ప్రభుత్వం ద్వారా అందే సంక్షేమ ఫలాలు, వేగవంతమైన అభివృద్ధే తమ ఏకైక అజెండా అని బొరగం శ్రీనివాసులు స్పష్టం చేశారు. నియోజకవర్గంలో విప్లవాత్మక మార్పులు రావాలన్నా, నిలిచిపోయిన అభివృద్ధి పరుగులు పెట్టాలన్నా ప్రజలందరూ ఏకమై కూటమి అభ్యర్థులకే తమ అమూల్యమైన ఓటు వేసి భారీ విజయాన్ని అందించాలని పిలుపునిచ్చారు. శ్రీనివాసులు మాట్లాడిన ప్రతి మాటలోనూ నియోజకవర్గ ప్రజల పట్ల ఆయనకు ఉన్న తపన, నిబద్ధత స్పష్టంగా కనిపించాయి. ఈ సుడిగాలి ప్రచార కార్యక్రమంలో బొరగం శ్రీనివాసులు వెన్నంటి నడిచేందుకు పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివచ్చాయి. తెలుగుదేశం, జనసేన, భాజపా కూటమికి చెందిన ముఖ్య నాయకులు, స్థానిక కింది స్థాయి కార్యకర్తలు, విలీన గ్రామాల ప్రజలు, యువజన సంఘాల సభ్యులు, మరియు పెద్ద ఎత్తున మహిళలు ఈ ప్రచారంలో ఉత్సాహంగా పాలుపంచుకున్నారు. శ్రీనివాసులు నాయకత్వంపై ఉన్న నమ్మకంతో ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా నినాదాలు చేస్తూ కాలనీ వీధుల్లోయాత్రగా కదిలారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంతో చిగురుమామిడి ఆర్ అండ్ ఆర్ కాలనీలో కూటమి బలం మరింత బలపడిందని, ఎన్నికల్లో ఇది చారిత్రాత్మక విజయానికి బాటలు వేస్తుందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

ఓటు చోరీకి నిరసనగా ఢిల్లీలో కాంగ్రెస్ ఆందోళన..

-ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ పోరాటం..

-నిరసనలో పాల్గొన్న పాలమూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్..

దేవరకద్ర, నవంబర్ 1 ప్రజా విక్షణం

ప్రజాస్వామ్య పరిరక్షణ, ఎన్నికల వ్యవస్థలో పారదర్శకతను కాపాడాలనే డిమాండ్‌తో ఏఐసీసీ పిలుపు మేరకు ఢిల్లీలో ఆదివారం నిర్వహించిన ఓటు చోరీ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. 150 మంది కాంగ్రెస్ నాయకులతో కలిసి వారు నిరసనలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం బీజేపీ ప్రభుత్వం చేతిలో కీలుబొమ్మగా మారిందని ఆరోపించారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగేలా పారదర్శకతను పాటించాలని, కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఓటు చోర్ -- మోదీ హటావో, భారత్ బచావో'.. నినాదంతో కూడిన బ్యానర్‌ను ప్రదర్శిస్తూ కాంగ్రెస్ నాయకులు తమ నిరసనను వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణకు, ఓటు హక్కు పవిత్రతను కాపాడేందుకు పోరాటం కొనసాగిస్తామని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పిసిసి ఓ బిసి వైస్ చైర్మన్ రాజా మూరి శ్రీనివాసులు, రవి కిరణ్, చందు యాదవ్, ప్రవీణ్, రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



గుర్వాయిగూడెంలో జోరుగా కూటమి ప్రచారం..

-బాధిత కుటుంబానికి రూ. 10,000 ఆర్థిక సహాయం అందజేసిన రాష్ట్ర ఆదివాసీ గిరిజన నాయకుడు పూసం అంజిబాబు!

-కూటమి అభ్యర్థుల భారీ విజయమే లక్ష్యంగా కన్నప్పగూడెం, గుర్వాయిగూడెం తదితర గ్రామాల్లో ఇంటింటా విస్తృత ప్రచారం

- ప్రజా సునామీని తలపిస్తున్న స్పందన.. రికార్డు మెజారిటీ ఖాయం: పూసం అంజిబాబు ధీమా

టీ. నర్సాపురం, నవంబర్ 01 (ప్రజా వీక్షణం):



ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం పరిధిలోని టీ. నర్సాపురం మండలంలో కూటమి అభ్యర్థుల విజయభేరి మోగించేందుకు నాయకులు సమరశంఖం పూరించారు. ప్రముఖ రాష్ట్ర ఆదివాసి గిరిజన కూటమి సీనియర్ నాయకుడు పూసం అంజిబాబు సారథ్యంలో ప్రచార పర్వం హోరెత్తుతోంది. ఎన్నికల ప్రచారంతో పాటు, కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలుస్తూ నాయకులు మానవత్వం చాటుకుంటున్నారు. భారీ విజయమే లక్ష్యంగా దూసుకుపోతున్న కూటమి ఏపుగుంట పంచాయతీ ఎంపీటీసీ అభ్యర్థిగా గ్లాస్ గుర్తుపై బరిలో నిలిచిన పోడియం మునీంద్ర రామ్ కుమార్, అలాగే జడ్పీటీసీ అభ్యర్థిగా సైకిల్ గుర్తుపై పోటీ చేస్తున్న కూరపాటి సుజాతల విజయమే లక్ష్యంగా కూటమి నాయకులు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఆదివారం నాడు గుర్వాయిగూడెం గ్రామంలో జరిగిన ప్రచార రథయాత్రకు పూసం అంజిబాబు ముందుండి నాయకత్వం వహించారు. ప్రచారంలోనే బాధిత కుటుంబానికి రూ. 10,000 ఆర్థిక సహాయం ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామాల్లో పర్యటిస్తున్న సమయంలోనే, ప్రజా సమస్యలపై కూటమి నాయకులు ప్రత్యేక చొరవ చూపారు. కొద్ది రోజుల క్రితం ఏపుగుంట గ్రామానికి చెందిన చాపల మడుగు వసంతరావు మరణించిన విషయం తెలుసుకున్న నాయకులు వెంటనే స్పందించారు. రాష్ట్ర ఆదివాసి గిరిజన నాయకుడు పూసం అంజిబాబు సమక్షంలో ఆ బాధిత కుటుంబానికి రూ. 10,000/- ఆర్థిక సహాయాన్ని అందజేసి, కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రచారంతో పాటు ఆపదలో ఉన్నవారికి సహాయం చేస్తూ కూటమి నాయకులు అండగా నిలవడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విస్తృత గ్రామాల్లో పర్యటన – ఓటర్ల అభ్యర్థన ఈ ప్రచారంలో ఉమ్మడి కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున కదం తొక్కి కన్నప్పగూడెం, లింగమ్మగూడెం, రామమ్మగూడెం, శ్రీరామవరం, గుర్వాయిగూడెం గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ప్రతి గడపకూ వెళ్లి కూటమి అభ్యర్థులకు మద్దతు కోరారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. రికార్డు మెజారిటీ ఖాయం: పూసం అంజిబాబు ధీమా ఈలి సందర్భంగా పూసం అంజిబాబు మీడియాతో మాట్లాడుతూ... కూటమి అభ్యర్థులు కేవలం గెలవడమే కాకుండా, రికార్డు స్థాయి భారీ అఖండ మెజారిటీతో తిరుగులేని విజయాన్ని సొంతం చేసుకుంటారని గట్టి ధీమా వ్యక్తం చేశారు. ప్రజల నుంచి వస్తున్న అపూర్వ స్పందనే కూటమి ప్రభంజనానికి నిదర్శనమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల సమన్వయకర్తలు, నాయకులు మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.





శ్రీధర ఏలేరు ఎంపీటీసీలో దూసుకెళ్తున్న తాళ్లూరి సురేష్‌లి

అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామంటున్న అభిమానులు, కార్యకర్తలు

కుక్కునూరు సెప్టెంబర్ 01(ప్రజా వీక్షణం):

కుక్కునూరు మండలం శ్రీధర ఏలేరు ఎంపీటీసీ పరిధిలో ఎంపీటీసీ అభ్యర్థి తాళ్లూరి సురేష్ ప్రచారం జోరుగా సాగుతోంది. అత్యంత ప్రజాదరణతో ప్రచారంలో దూసుకుపోతున్నారు.ప్రతి గ్రామంలో గడపగడపకు తిరుగుతూ ప్రజలను కలుస్తున్న సురేష్ అన్నకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఆయన ప్రచారంలో అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా తాళ్లూరి సురేష్ మాట్లాడుతూ... "గతంలో నేను చేసిన అభివృద్ధి, నా మంచితనమే నన్ను గెలిపిస్తుంది. ప్రజలు ఎప్పుడూ నన్ను సమర్థిస్తూ, అభిమానిస్తూ ఉన్నారు. వారి ఆశీర్వాదంతోనే ఈసారి కూడా ఘన విజయం సాధిస్తా" అని తెలిపారు.
శ్రీధర ఏలేరులో సురేష్ అన్నకు వస్తున్న ఆదరణతో ఆయన గెలుపు ఖాయమని స్థానికులు చెబుతున్నారు. ఈ ప్రచారంలో స్థానికులు కార్యకర్తలు అభిమానులు కూటమి నాయకులు పాల్గొన్నారు



ప్రజావీక్షణం
దినపత్రిక

పిడుగుపాటుకు మృతి చెందిన కుటుంబానికి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ రూ లక్ష ఆర్థిక సాయం

తాడేపల్లిగూడెం ప్రతినిధి, నవంబర్ 1 (ప్రజా వీక్షణం)

తుపాను ప్రభావంతో పిడుగుపాటుకు గురై మృతి చెందిన బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ రూ లక్ష ఆర్థిక సహాయం అందించారు. పెంటపాడు మండలం బోడపాడు గ్రామానికి చెందిన పాల రాంబాబు పిడుగుపాటుకు గురై మృతి చెందడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ బాధిత కుటుంబాన్ని ఆదివారంపరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారికి మనోధైర్యం కల్పించారు. కుటుంబానికి అండగా నిలుస్తూ రూ.లక్ష ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని, కష్టకాలంలో తోడుగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు



ఏపీగుంట పంచాయతీలో హోరెత్తిన కూటమి ప్రచారం..

ఉవ్వెత్తున ఎగసిపడుతున్న ప్రజా స్పందన!


- జనసేన సీనియర్ నేత సీహెచ్ నవీన్ ఆధ్వర్యంలో దూసుకుపోతున్న ఎన్నికల ప్రచారం

- కూటమి ఘనవిజయమే లక్ష్యంగా ఇంటింటా ఓట్లు అభ్యర్థిస్తున్న నాయకులు

టీ. నర్సాపురం/ఏపుగుంట పంచాయతీ, నవంబర్ 01 (ప్రజా వీక్షణం):

ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం పరిధిలోని టీ. నర్సాపురం మండలంలో కూటమి అభ్యర్థుల విజయభేరి మోగించేందుకు నాయకులు సమరశంఖం పూరించారు. ఏపీగుంట పంచాయతీ పరిధిలో కూటమి శ్రేణులు గడప గడపకూ తిరుగుతూ జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నాయి. ప్రచార రథంతో ముందుకు సాగుతూ కూటమి శ్రేణుల్లో సరికొత్త జోష్ నింపుతున్నారు జనసేన సీనియర్ నేత సీహెచ్ నవీన్.భారీ విజయమే లక్ష్యంగా కూటమి దూకుడు ఏపీగుంట పంచాయతీ ఎంపీటీసీ అభ్యర్థిగా గ్లాస్ గుర్తుపై బరిలో నిలిచిన పోడియం మునీంద్ర రామ్ కుమార్, అలాగే జడ్పీటీసీ అభ్యర్థిగా సైకిల్ గుర్తుపై పోటీ చేస్తున్న కూరపాటి సుజాతల విజయమే లక్ష్యంగా కూటమి నాయకులు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఈ ప్రచార రథానికి సారథ్యం వహిస్తూ ఆదివారం నాడు గుర్వాయిగూడెం గ్రామంలో సీహెచ్ నవీన్ ముందుండి ప్రచారాన్ని నడిపించారు. ప్రజా సునామీని తలపిస్తున్న స్పందన: నాయకుల ధీమాఈ సందర్భంగా సీహెచ్ నవీన్ మీడియాతో మాట్లాడుతూ... కూటమి అభ్యర్థులు కేవలం గెలవడమే కాకుండా, రికార్డు స్థాయి భారీ అఖండ మెజారిటీతో తిరుగులేని విజయాన్ని సొంతం చేసుకుంటారని గట్టి ధీమా వ్యక్తం చేశారు. ప్రజల నుంచి వస్తున్న అపూర్వ స్పందనే కూటమి ప్రభంజనానికి నిదర్శనమని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఎన్నికల బరిలో సరికొత్త జోరు కూటమి పార్టీల సమన్వయంతో సాగిన ఈ ఇంటింటా ప్రచారంలో ఉమ్మడి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున కదం తొక్కారు. ప్రతి గడపకూ వెళ్లి కూటమి అభ్యర్థులకు మద్దతు కోరగా, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కూటమి నేతల రాకతో గుర్వాయిగూడెం ప్రాంతంలో ఎన్నికల రాజకీయం ఒక్కసారిగా మార్మోగింది.





అధికారం కోసం ప్రజాస్వామ్యాన్ని బలిచేయొద్దు!





-ఓటు హక్కును హరించే కుట్రలను సహించేది లేదు..
- మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్..
-ఢిల్లీ రాంలీలా మైదాన్, తెలంగాణ భవన్ లో జరిగిన సమావేశాలలో పాల్గొన్న నీలం..
-ఏఐసీసీ పిలుపు మేరకు ఢిల్లీ రామ్‌లీలా మైదానంలో ఓట్ బచావో - దేశ్ బచావో కార్యక్రమానికి హాజరు..

పటాన్ చేరు : నవంబర్ 1(ప్రజా వీక్షణం)

ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ, రాజ్యాంగ వ్యవస్థలను తమ రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా ఉపయోగించుకోవాలని చూస్తున్న బీజేపీ పాలనకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరపడ్డాయని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి నీలం మధు ముదిరాజ్ విమర్శించారు.
ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో ఈరోజు నవంబర్ 1న కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఓట్ బచావో.. దేశ్ బచావో' భారీ నిరసన కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ మహేష్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర నేతలతో కలిసి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ విధానాలను విమర్శిస్తూ ప్రజల ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యతను విస్మరించి ఎన్నికల వ్యవస్థపై అనుమానాలు కలిగించే పరిస్థితులకు బీజేపీ పాలకులు కారణమవుతున్నారని మండిపడ్డారు.
ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పేరుతో అర్హులైన ఓటర్ల హక్కులకు భంగం కలగకూడదని డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్యంలో ఓటు అనేది సామాన్యుడికి ఉన్న అత్యంత శక్తివంతమైన ఆయుధమని, అలాంటి ఓటు హక్కును కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రజలు తమ పాలకులను ఎన్నుకునే హక్కును ప్రశ్నార్థకం చేసే ఎలాంటి చర్యలైనా ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడాల్సిన కేంద్ర ప్రభుత్వం వాటిని బలహీనపరిచే విధంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.దేశంలో ప్రజాస్వామ్య సంస్థల స్వతంత్రత, ఎన్నికల ప్రక్రియ పారదర్శకతపై ప్రజలకు నమ్మకం కలిగించాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల సంఘం వ్యవహారశైలిపై ప్రతిపక్షాలు లేవనెత్తుతున్న ప్రశ్నలకు సమాధానాలు చెప్పాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. ప్రజల గొంతుకను అణచివేయాలని చూస్తే కాంగ్రెస్ పార్టీ మరింత బలంగా పోరాడుతుందని హెచ్చరించారు.రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా సాగుతున్న ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమానికి కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు అండగా నిలవాలని నీలం మధు కోరారు. అధికారం శాశ్వతం కాదని, ప్రజాస్వామ్యమే దేశానికి అసలైన బలమని పేర్కొంటూ, రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

టీ నర్సాపురం మండలం సాలిగూడెం గ్రామంలో హోరాహోరీగా వైఎస్ఆర్సీపీ ఎంపీటీసీ-2 అభ్యర్థి గా రాజీవ్ గాంధీ ప్రచారం !






-చీకటిని లెక్కచేయకుండా ప్రతి గడపకూ వెళ్లి ఓటర్లను ఆప్యాయంగా పలకరించిన కలపాల రాజీవ్ గాంధీ
-వైఎస్ఆర్సీపీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ సీనియర్ నేత ఎల్లిన వెంకటరత్నం పిలుపు

టీ నర్సాపురం, సెప్టెంబర్ 01 ప్రజా వీక్షణం):

ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గ పరిధిలోని టీ నర్సాపురం మండల పరిషత్ ఎన్నికల రాజకీయం రంజుగా మారుతోంది. పోలింగ్ సమయం దగ్గర పడుతుండటంతో అభ్యర్థులు పగలు, రాత్రి తేడా లేకుండా ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఇందులో భాగంగా తిరుమల దేవి పేట ఎంపీటీసీ-2 స్థానం నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా బరిలో నిలిచిన కలపాల రాజీవ్ గాంధీ తన విజయమే లక్ష్యంగా రాత్రివేళ కూడా జోరుగా ప్రచారం నిర్వహిస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు.
సాలిగూడెం గ్రామంలో ఉత్సాహంగా రాత్రి సమయపు 'గడప గడప' ప్రచారం... ఎన్నికల ప్రచారంలో భాగంగా సాలిగూడెం గ్రామంలో వైఎస్ఆర్సీపీ ఎంపీటీసీ అభ్యర్థి కలపాల రాజీవ్ గాంధీ రాత్రి సమయంలోనూ ఉత్సాహంగా 'గడప గడప' ప్రచారం చేపట్టారు. పగటిపూట పనులకు వెళ్లే ఓటర్లంతా రాత్రివేళ ఇంట్లోనే ఉంటుండటంతో... రాజీవ్ గాంధీ నేరుగా ప్రతి ఇంటి ముంగిటకూ వెళ్లారు. చీకటి పడినప్పటికీ లెక్కచేయకుండా గ్రామంలో గడప గడపకూ తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటూ, స్థానిక సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీనిచ్చారు. రాత్రివేళ అభ్యర్థి నేరుగా ఇంటివద్దకు వచ్చి పలకరించడంతో గ్రామస్తులు, మహిళలు ఆయనకు సాదర స్వాగతం పలికారు.కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎల్లిన వెంకటరత్నం ప్రత్యేక ప్రకటన: రాజీవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి
ఈ ఎన్నికల నేపథ్యంలో, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే ప్రముఖ నాయకులు ఎల్లిన వెంకటరత్నం మీడియా ముఖంగా స్పందించారు. సాలిగూడెం గ్రామంలో రాత్రి వేళల్లో సైతం రాజీవ్ గాంధీకి వస్తున్న ప్రజాదరణను ఆయన కొనియాడారు. ప్రజలందరూ ఏకమై వైఎస్ఆర్సీపీ అభ్యర్థికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఎల్లిన వెంకటరత్నం మీడియాతో మాట్లాడుతూ..."టీ నర్సాపురం మండలంలోని తిరుమల దేవి పేట ఎంపీటీసీ-2 స్థానం నుండి పోటీ చేస్తున్న కలపాల రాజీవ్ గాంధీ యువకుడు, చురుకైనవాడు మరియు ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడు. సాలిగూడెం గ్రామంలో ఆయన పగలు, రాత్రి అని తేడా లేకుండా చేస్తున్న ప్రచారానికి ప్రజల నుండి అపూర్వమైన, ఊహకందని స్పందన లభిస్తోంది. ప్రతి ఇంటినీ ఆప్యాయంగా పలకరిస్తూ ఆయన ముందుకు సాగుతున్న తీరు అభినందనీయం. మన ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలన్నా, ప్రజా సంక్షేమ ఫలాలు ప్రతి గడపకూ అందాలన్నా రాజీవ్ గెలుపు ఎంతో ముఖ్యం. కాబట్టి కుల, మత, పార్టీలకు అతీతంగా గ్రామ ప్రజలందరూ ఒక్కతాటిగా ఆలోచించాలి. ఆయనకు కేటాయించిన 'ఫ్యాన్' గుర్తుపై మీ అమూల్యమైన ఓట్లను వేసి, తిరుగులేని రీతిలో భారీ మరియు అఖండ మెజారిటీతో కలపాల రాజీవ్ గాంధీని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడిగా నేను సవినయంగా, స్పష్టంగా కోరుతున్నాను."అంటూ ఎల్లిన వెంకటరత్నం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తెలిపారు. ఎల్లిన వెంకటరత్నం ఇచ్చిన ఈ బలమైన పిలుపు, అభ్యర్థి రాత్రి సమయపు చురుకైన ప్రచారంతో టీ నర్సాపురం మండల రాజకీయాల్లో ఒక్కసారిగా జోష్ పెరిగింది. సాలిగూడెం గ్రామంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లోనూ రాజీవ్ గాంధీ విజయ సమీకరణాలు మరింత బలపడ్డాయని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. పోలింగ్ రోజు దగ్గరపడుతున్న కొద్దీ ప్రచారం మరింత ఊపందుకోనుంది.





Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL) 9866330400 prajaveekshanam@gmail.com

ప్రజావీక్షణం
దినపత్రిక
GENERAL NEWS
02 సోమవారం నవంబర్ 2026
www.prajaveekshanam.in

కొయ్యలగూడెం సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ అభ్యర్థుల భారీ హామీల వర్షం!



-జడ్పిటిసి అభ్యర్థి కునపోము రాజారత్నం ఆధ్వర్యంలో కొయ్యలగూడెంలో జోరుగా ఇంటింటి ప్రచారం..

-భారీ సంఖ్యలో పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు

కొయ్యలగూడెం సెప్టెంబర్ 01(ప్రజా వీక్షణం)

కొయ్యలగూడెం మండలాన్ని అన్ని రంగాల్లోనూ అగ్రగామిగా తీర్చిదిద్దడమే తన ధ్యేయమని, తనను జడ్పిటిసి అభ్యర్థిగా భారీ మెజారిటీతో గెలిపిస్తే మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని మాజీ ఎంపీటీసీ సభ్యుడు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కునపోము రాజారత్నం స్పష్టం చేశారు. ఆదివారం మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ పోలవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండి విజయభాస్కర్‌తో కలిసి ఆయన విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను కలుస్తూ, కాంగ్రెస్ పార్టీ విధానాలను, తమ అభివృద్ధి ప్రణాళికలను వివరించారు.ఈ సందర్భంగా ప్రచారంలో కునపోము రాజారత్నం మాట్లాడుతూ.. తాను కాంగ్రెస్ పార్టీ తరఫున మండల జడ్పిటిసి అభ్యర్థిగా బరిలో నిలిచానని తెలిపారు. అదేవిధంగా, పట్టణంలోని రెండవ సెగ్మెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థిగా తగరం రాజు పోటీ చేస్తున్నారని గుర్తుచేశారు. ప్రజలందరూ రాబోయే ఎన్నికలలో తమ అమూల్యమైన ఓట్లను 'హస్తం' గుర్తుపై ముద్ర వేసి, భారీ మెజారిటీతో జడ్పిటిసి, ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తామని భరోసా ఇచ్చారు.కొయ్యలగూడెం మండల ప్రజల చిరకాల కోరికలను నెరవేర్చడమే లక్ష్యంగా కునపోము రాజారత్నం పలు కీలక హామీలను ప్రకటించారు. తాను జడ్పిటిసిగా గెలిచిన వెంటనే క్రింది అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన చేపడతామని హామీ ఇచ్చారు: వైద్య రంగం మెరుగుదల : మండల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా కొయ్యలగూడెంలో ఒక అత్యాధునిక ప్రభుత్వ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేయడం.నిరుపేద విద్యార్థులకు వసతి : ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనార్టీ వర్గాలకు చెందిన నిరుపేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవడానికి వీలుగా ప్రత్యేక వసతి గృహాల (హాస్టల్స్) ఏర్పాటు.రైతు బాటలో రోడ్లు : అన్నదాతలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ పొలాలకు సులభంగా వెళ్లేందుకు వీలుగా పక్కా రోడ్ల నిర్మాణం.
అత్యవసర రక్షణ : కొయ్యలగూడెం పట్టణంలో ప్రాణ, ఆస్తినష్టాలను నివారించడానికి నూతనంగా అగ్నిమాపక కేంద్రం (ఫైర్ స్టేషన్) ఏర్పాటు.
తాగునీటి సౌకర్యం : ప్రతి గ్రామంలోనూ త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా నూతన మంచినీటి ట్యాంకుల నిర్మాణం మరియు సరఫరా వ్యవస్థ పటిష్టం చేయడం.మౌలిక వసతులు : గ్రామాల్లో మరియు పట్టణంలో మెరుగైన డ్రైనేజీ వ్యవస్థల నిర్మాణం, ప్రతి రోడ్డును సిసి (సీసీ) రహదారిగా మార్చడం.
విద్యుద్దీకరణ : విద్యుత్ సౌకర్యం లేని మారుమూల ప్రాంతాలకు నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి నిరంతరం విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకోవడం.ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా కాంగ్రెస్ ఇన్‌చార్జ్ బోర్ర రవిచంద్ర, ప్రముఖ నాయకులు దారం సత్తిరాజు, పేరుబోయిన లక్ష్మణరావు, పట్టపు రవి, కోసపు వంశీకృష్ణ తదితర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఇంటింటి ప్రచారాన్ని విజయవంతం చేశారు.

తెలంగాణలో ఏ విద్యార్థి కూడా ఖాళీ కడుపుతో పాఠశాలకు వెళ్లకూడదు

(ప్రజా వీక్షణం)//మెదక్ జిల్లా ప్రతినిధి,

మెదక్ : తెలంగాణ మంత్రివర్గం తీసుకున్న నిర్ణయం చాలా గొప్పది. ఈ నిర్ణయం ఒక గొప్ప లక్ష్యంగా మారి తెలంగాణ స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ ప్రోగ్రామ్ ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని అమలు చేసే అవకాశం హరే కృష్ణ మూవ్మెంట్ చారిటబుల్ ఫౌండేషన్కు ఇచ్చినందుకు తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు.ఈ కార్యక్రమం ద్వారా ప్రతిరోజూ 20 లక్షల మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పోషక విలువలతో కూడిన అల్పాహారం అందుతుంది. ఈ స్థాయిలో విద్యార్థులకు ప్రతిరోజూ బ్రేక్‌ఫాస్ట్ అందించే కార్యక్రమం భారతదేశంలోనే ప్రత్యేకమైనది. భవిష్యత్తులో ఇది ప్రపంచంలోనే అతిపెద్ద ప్రభుత్వ స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ ప్రోగ్రామ్‌గా నిలిచే అవకాశం ఉంది. మా సెంట్రలైజేడ్ కమ్యూనిటీ వంటశాలల్లో ప్రత్యేకంగా రూపొందించిన యంత్రాలను ఉపయోగిస్తూ, మా సిబ్బంది ప్రతిరోజూ ఉదయం వేడి, తాజా, పరిశుభ్రమైన అల్పాహారాన్ని లక్షలాది మంది పిల్లలకు సమయానికి అందిస్తున్నారు.ఈ రోజు మంచి పోషకాహారం పొందే పిల్లలే రేపటి భారతదేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తారు. తెలంగాణ పిల్లలకు సేవ చేసే ఈ గొప్ప అవకాశం ఇచ్చిన తెలంగాణ ప్రభుత్వానికి, గౌరవ ముఖ్యమంత్రి గారికి, ఉప ముఖ్యమంత్రి గారికి, మంత్రివర్గంలోని ప్రతి ఒక్కరికీ మా హృదయపూర్వక ధన్యవాదాలు.





ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు జన్మదిన వేడుకలతో దద్దరిల్లిన మెదక్ రాందాస్ చౌరస్తా!

రోహిత్‌రావు బర్త్‌డే సందర్భంగా మెదక్ రాందాస్ చౌరస్తాలో అంబరాన్నంటిన సంబరాలు!

(ప్రజా వీక్షణం)//మెదక్ జిల్లా ప్రతినిధి,

మెదక్ : రాష్ట్ర రా రైస్ మిల్లర్ల ప్రధాన కార్యదర్శి ఉట్కూరు వీరేశం ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు!మున్సిపల్ చైర్‌పర్సన్ కానుగు రాధిక భూపతిరాజు, రాష్ట్ర రా రైస్ మిల్లర్ల ప్రధాన కార్యదర్శి ఉట్కూరు వీరేశం ఆధ్వర్యంలో పండుగ వాతావరణం!ఏకధాటిగా గంటపాటు బాణసంచా పేలుళ్లు.. రంగురంగుల వెలుగులతో కనువిందు!భారీ స్క్రీన్‌పై అభిమానులు, మున్సిపల్ కౌన్సిలర్ల ఫొటోల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణ!రాష్ట్ర రా రైస్ మిల్లర్ల ప్రధాన కార్యదర్శి ఉట్కూరు వీరేశం ఆధ్వర్యంలో రోహిత్‌రావు జన్మదిన సంబరాలు!చైర్‌పర్సన్ కానుగు రాధిక భూపతిరాజు, ఉట్కూరు వీరేశం ఆధ్వర్యంలో అట్టహాసంగా వేడుకలు!గంటపాటు ఆగకుండా బాణసంచా పేలుళ్లు.. మెదక్ రాందాస్ చౌరస్తాలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన సంబరాలు!అభిమానులు, కౌన్సిలర్ల ఫొటోలతో భారీ స్క్రీన్ ప్రదర్శన.. ప్రజలను ఆకట్టుకున్న బాణసంచా వెలుగులు!





జగన్నాధపురంలో అమరవీరుల సంస్మరణ కరపత్రం ఆవిష్కరణ

సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో నవంబర్ 1 నుండి 7 వరకు అమరవీరుల వారోత్సవాలులి

ములకలపల్లి, నవంబర్ 01 (ప్రజా వీక్షణం):

ములకలపల్లి మండలంలోని జగన్నాధపురంలో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ వారోత్సవాల కరపత్రాన్ని ఘనంగా ఆవిష్కరించారు. నవంబర్ 1 నుండి 7వ తేదీ వరకు నిర్వహించనున్న ఈ వారోత్సవాల కరపత్రాన్ని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు కల్లూరు కిషోర్, పోతుగంటి లక్ష్మణ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా అమరవీరుల త్యాగాలను, వారి ఆశయాలను స్మరిస్తూ గ్రామగ్రామాన సభలు, ప్రదర్శనలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.మోడీ ప్రభుత్వ ఫాసిస్టు విధానాలపై నిప్పులు చెరిగిన నేతలు ఈ కార్యక్రమంలో నాయకులు కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. సమాజంలో సైన్స్, టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్నా సంపద కొద్దిమంది చేతిలోనే పోగుపడుతోందని, నిరుద్యోగం, విపరీతమైన ధరల పెరుగుదల వల్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్లకు



దేశ సంపద దోచిపెట్టుడులి : మోడీ ప్రభుత్వం రైల్వేలు, ఎల్ఐసీ, బ్యాంకులు, విమానాశ్రయాలు వంటి ప్రభుత్వ రంగ సంస్థలను అదానీ, అంబానీలకు కారుచౌకగా కట్టబెడుతోందని ధ్వజమెత్తారు.మతోన్మాద రాజకీయాలు : బీజేపీ, ఆర్ఎస్ఎస్ దేశంలో మతోన్మాదం, మూఢభక్తిని ప్రోత్సహిస్తూ ప్రజల ఐక్యతను దెబ్బతీస్తున్నాయని మండిపడ్డారు. ఓట్ చోరీ, నోట్ చోరీలతో ఫాసిస్టు ప్రభుత్వాన్ని శాశ్వతం చేసుకోవాలని చూస్తున్నారని విమర్శించారు.నూతన ప్రజాస్వామిక విప్లవమే శ్రద్ధాంజలి వర్తమాన పెట్టుబడిదారీ సమాజం తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోందని, దేశాన్ని, ప్రజలను కాపాడేందుకు నూతన ప్రజాస్వామిక విప్లవం ఒక్కటే మార్గమని నాయకులు స్పష్టం చేశారు. అమరవీరుల స్ఫూర్తిని కొనసాగిస్తూ వారి సమసమాజ స్థాపనకు ప్రతిన బూనడమే వారికి అర్పించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో భాగంగా "అమరవీరులకు విప్లవ జోహార్లు", "అమరుల సోషలిస్టు స్వప్నాలకు వారసులుగా నిలబడదాం", "నూతన ప్రజాస్వామిక విప్లవం వర్ధిల్లాలి" అంటూ విప్లవ నినాదాలతో జగన్నాధపురోం మారుమోగింది.ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ సంయుక్త మండల కార్యదర్శి కోర్సా రామకృష్ణ, రచ్చన్నగూడెం సర్పంచ్ మడకం విజయ, మండల నాయకులు బండారు నాగేంద్రబాబు, నకిరికంటి నాగేశ్వరరావు, ఎర్రగొర్ల రామారావు, ఓరుగంటి శ్రీను, వెంకటేష్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

GENERAL NEWS
02 సోమవారం నవంబర్ 2026
www.prajaveekshanam.in
ప్రజావీక్షణం
దినపత్రిక

ఇల్లులేని వారికీ ఇందిరమ్మ ఇంటితో కల సాకారం

పేదవారికి గౌరవంగా బ్రతికేందుకు రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటు

నూతన ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఏం డి ముల్తానీ

జహీరాబాద్: అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్ల పథకన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందాలని, ప్రతి కుటుంబం ఆత్మగౌరవంతో సొంతింటిలో జీవించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు ఏం డి ముల్తానీ అన్నారు. నియోజకవర్గ పరిధి ఝరాసంగం మండలంలోనీ పొట్పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి అయినా సందర్భంగా లబ్ధిదారుడు కొనే విరన్న ఆహ్వానం మేరకు డిసిసి ఉపాధ్యక్షులు ముల్తానీ హాజరై రిబ్బన్ కత్తారించి నూతన గృహాన్ని ప్రారంభిస్తు లబ్ధిదారునికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పెదవరికి అండగా నిలిచేందుకు అహర్నిశలు కృషి చేస్తుందని, ఇల్లు లేనివారికి ఇళ్లను మంజూరు చేసి నిర్మాణం కోసం 5 లక్షల ఆర్థిక సహకారం అందిస్తుందని అన్నారు. గృహప్రవేశం కార్యక్రమంలో భాగంగా హాజరైన అతిథులకు లబ్ధిదారుడు శాలువాకప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ఉప అధ్యక్షులు మొహమ్మద్ ముల్తని, సీనియర్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి, మల్లికార్జున్ పొట్ పల్లి, కవలాంపల్లి భాస్కర్ రెడ్డి, అశోక్, నగేష్, గడ్డి ప్రకాష్, శ్రీశైలం, ఇస్మాయిల్, నాయకులు, పొట్ పల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



తెల్లరాయిగూడెంలో జోరుగా కివ్వాక ఎంపీటీసీ అభ్యర్థి కుంజా భద్రం ఎన్నికల ప్రచారం!

- గోత్తికోయ సోదరులను కలిసి మద్దతు కోరిన కూటమి అభ్యర్థి

- చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పాలనా సంక్షేమ ఫలాలను గడపగడపటికీ చేరవేస్తున్న వైనం

- గెలిచిన వెంటనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఘన హామీ -



కుక్కునూరు సెప్టెంబర్ 01(ప్రజా వీక్షణం)

స్థానిక సంస్థల ఎన్నికల సమరం రంజుగా మారుతున్న తరుణంలో, కివ్వాక ఎంపీటీసీ అభ్యర్థి కుంజా భద్రం తమ ప్రచారంలో దూసుకుపోతున్నారు. తాజాగా ఆయన తెల్లరాయిగూడెం గ్రామంలో విస్తృతంగా పర్యటించి, ఇంటింటి ప్రచారంతో హోరెత్తించారు. గ్రామంలోని ప్రతికూల పరిస్థితులను అధిగమిస్తూ, ప్రజల మధ్యకు వెళ్తున్న ఆయనకు అన్ని వర్గాల నుండి విశేష స్పందన లభిస్తోంది.

గోత్తికోయ సోదరుల ఆప్యాయ పలకరింపులు - సంపూర్ణ మద్దతు:

ఈ ఎన్నికల ప్రచారంలో భాగంగా కుంజా భద్రం గారు తెల్లరాయిగూడెంలోని గోత్తికోయ సోదరులను ప్రత్యేకంగా కలుసుకున్నారు. వారి నివాసాల వద్దకు వెళ్లి, వారి యోగక్షేమాలను ఆరా తీశారు. గిరిజన సోదరులతో ఆప్యాయంగా ముచ్చటించిన ఆయన, రాబోయే ఎన్నికలలో తమను ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష :

ఈ సందర్భంగా ప్రచార సభల్లో కుంజా భద్రం మాట్లాడుతూ... రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం గిరిజనుల అభ్యున్నతి, సంక్షేమం కోసం చేపడుతున్న ఎన్నో చారిత్రాత్మక కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల దూరదృష్టితో కూడిన సుపరిపాలన వల్ల గిరిజన ప్రాంతాల్లో వస్తున్న మార్పులను ఆయన కొనియాడారు. పేదరికం నిర్మూలనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు.

సమస్యల పరిష్కారమే నా ప్రథమ కర్తవ్యం - ఘన హామీ :

గ్రామంలోని గిరిజనులు ఎదుర్కొంటున్న పలు స్థానిక సమస్యలను ఈ సందర్భంగా కుంజా భద్రం సానుకూలంగా ఆలకించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే, ఎంపీపీ గారి ప్రత్యేక ఆధ్వర్యంలో గోత్తికోయ సోదరుల సమస్యలన్నింటినీ ఒకదాని తర్వాత ఒకటిగా శాశ్వత ప్రాతిపదికన పరిష్కరిస్తానని ఆయన ఘనంగా హామీ ఇచ్చారు. ఈ మేరకు ఆయన ఇచ్చిన భరోసా గిరిజనులలో ఎంతో భరోషాను నింపింది.

సైకిల్ గుర్తుకే మా ఓటు - జై కొట్టిన గిరిజనులు:

కూటమి అభ్యర్థి కుంజా భద్రం చెబుతున్న అభివృద్ధి వికాస కార్యక్రమాలు, సంక్షేమ ధ్యేయానికి ఆకర్షితులైన గిరిజనులందరూ ఏకకంఠంతో తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. తమ అమూల్యమైన ఓట్లను తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమికి చెందిన 'సైకిల్' గుర్తుకే గుద్దతామని వారు స్పష్టం చేశారు. గిరిజనుల నుండి వస్తున్న ఈ సానుకూల స్పందనతో అభ్యర్థితో పాటు కూటమి నాయకులలోనూ ఆనందోత్సాహాలు వెల్లువెత్తాయి. ప్రచారం ముగించుకుని తిరిగి వస్తున్న తరుణంలో నాయకులు ఎంతో ఉత్సాహంగా కనిపించారు. ఈ కార్యక్రమంలో కూటమికి చెందిన పలువురు ప్రముఖ నాయకులు, స్థానిక కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొని ప్రచారాన్ని దిగ్విజయవంతం చేశారు.

గిరిజన సర్పంచ్‌పై చిన్నచూపు..

అభివృద్ధికి అడ్డంకులు

- కార్యదర్శి సస్పెన్షన్ కోసం డిమాండ్

-పెంటకుప్పల తొలగింపుకు నిరసన.. పత్రాలపై సంతకాలు లేక ఇబ్బంది

రెండు రోజుల్లో చర్య లేకపోతే కలెక్టరేట్ ముట్టడికి సిద్ధమని హెచ్చరిక

కథనం

జహీరాబాద్ ప్రజా వీక్షణం)

సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలం పిచెర్యాగడి పాత తండా గిరిజన సర్పంచ్ రామావత్ భీమి బాయిపై గ్రామ పంచాయతీ కార్యదర్శి అక్తర్ చిన్నచూపు చూస్తున్నారని, కుల వివక్షతో ప్రవర్తిస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. గ్రామాభివృద్ధికి అడ్డంగా నిలిచి, ప్రతిపక్ష నాయకులకు వత్తాసు పలుకుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కార్యదర్శిని విధుల నుంచి తప్పించి, స్థానంలో వేరే కార్యదర్శిని నియమించాలని డిమాండ్ చేశారు.పెంటకుప్పలపై నిర్లక్ష్యం గ్రామంలోని పెంటకుప్పలను తొలగించాలని రెండు నెలల క్రితమే స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ కార్యదర్శి పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సర్పంచ్ భీమి బాయి ఆరోపించారు. పేద ప్రజలు తమ ఇళ్లను రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి అవసరమైన బ్యాక్‌లాగ్ డేటా పత్రాలపై సంతకాలు చేయడం లేదని, దీనివల్ల తండా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామసభలో గందరగోళం గ్రామపంచాయతీలో జరుగుతున్న అభివృద్ధి పనుల సమాచారాన్ని ప్రతిపక్ష నాయకులకు లీక్ చేస్తూ, గ్రామంలో ఉద్దేశపూర్వకంగా వివాదాలు సృష్టిస్తున్నారని కూడా ఆమె ఆరోపించారు. ఈ నెల 26న నిర్వహించిన గ్రామసభకు మాజీ సర్పంచ్‌ను పిలిపించి సభను గందరగోళానికి గురిచేశారని, ఆ సభలో తీసుకున్న ముఖ్య తీర్మానాల అమలుకు కార్యదర్శి అడ్డుపడుతున్నారని పేర్కొన్నారు.గిరిజన మహిళా సర్పంచ్‌కు నిత్యం అవమానాలు ఎదురవుతున్నాయని, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా తగిన చర్య తీసుకోలేదని ఆమె మండిపడ్డారు. ఈ నేపథ్యంలో తండా ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కలెక్టరేట్ ముట్టడికి హెచ్చరిక కార్యదర్శిని విధుల నుంచి తప్పించి వేరే కార్యదర్శిని కేటాయించాలని అధికారులను కోరినా ఫలితం లేకుండా పోయిందని సర్పంచ్ ఆరోపించారు. రెండు రోజుల్లోగా ఉన్నతాధికారులు స్పందించకపోతే, తండా ప్రజలతో కలిసి కలెక్టరేట్‌ను ముట్టడించడానికి సిద్ధమని ఆమె హెచ్చరించారు.
ఎడిటర్ నోట్ ఈ కథనంలోని ఆరోపణలన్నీ సర్పంచ్ రామావత్ భీమి బాయి వైపు నుంచి వచ్చినవే. కార్యదర్శి అక్తర్ వైపు ప్రతివాదం, అధికారుల వివరణ లభించడం లేదు. విచారణ పూర్తయ్యే వరకు ఇవి ఆరోపణలుగానే పరిగణించాలి. నమస్తే తెలంగాణ వంటి పత్రికలు ప్రజల సమస్యలను ముందుకు తీసుకెళ్లి, పరిపాలనా యంత్రాంగం స్పందించేలా చేసే దిశగా కథనాలను ప్రచురిస్తాయి.



కేంద్ర ప్రభుత్వం ఎస్.ఐ.ఆర్. ను రద్దు చేసి జ్ఞానేశ్ కుమార్ బర్తరఫ్ చేయాలి





ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మర్రి శ్రీమాన్ ,నెర్లకంటి శ్రీకాంత్ డిమాండ్

(ప్రజా వీక్షణం) //ఖమ్మం బ్యూరో

ఢిల్లీ రామలీల మైదానంలో ఇండియా కూటమి భారీ బహిరంగ సభలో పాల్గొన్న ూ×ఖీ తెలంగాణ రాష్ట్ర నాయకులు న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా ఓట్ల తొలగింపును నిరసిస్తూ, ఎస్ఐఆర్ (ూ×=) ప్రక్రియను తక్షణమే రద్దు చేయాలని, కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియా కూటమి ఆధ్వర్యంలో ఢిల్లీలోని రామలీల మైదానంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ూ×ఖీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మర్రి శ్రీమాన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేర్లకంటి శ్రీకాంత్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎన్నికల వ్యవస్థను తన రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటోందని తీవ్రంగా ఆరోపించారు. కేంద్ర ఎన్నికల సంఘాన్ని, ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను ఉపయోగించుకొని పశ్చిమ బెంగాల్, తమిళనాడు, ఢిల్లీతో పాటు మరికొన్ని రాష్ట్రాల్లో లక్షలాది మంది ఓటర్ల పేర్లను ఓటరు జాబితాల నుంచి తొలగించారని విమర్శించారు. ఈ విధంగా పరోక్షంగా బీజేపీ అధికారంలోకి రావడానికి జ్ఞానేశ్ కుమార్ సహకరిస్తున్నారని ఆరోపించారు.ఈ దేశంలో ఓట్ల దొంగతనం జరుగుతోందని, ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్వీర్యం చేసేలా పేపర్ల దొంగతనం కూడా జరుగుతోందని వారు మండిపడ్డారు. ఎంపీలను అక్రమంగా కొనుగోలు చేస్తూ ప్రభుత్వాలను మార్చడం, రాజకీయ పార్టీలను చీల్చడం, పార్టీ గుర్తులను సైతం దొంగిలించే రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రజలు తమ ఓటు ద్వారా ఎన్నుకున్న ప్రభుత్వాలను కూల్చడం, ప్రజాస్వామ్య విలువలను కాలరాయడం దేశ రాజకీయ వ్యవస్థకు ప్రమాదకరమని అన్నారు.దేశవ్యాప్తంగా సుమారు 13 కోట్ల ఓట్ల తొలగింపునకు సంబంధించిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కును కాపాడాలని డిమాండ్ చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియను తక్షణమే రద్దు చేయాలని, జ్ఞానేశ్ కుమార్ తన పదవికి రాజీనామా చేయాలని వారు కోరారు.ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం విద్యార్థి, యువజన సంఘాలు దేశవ్యాప్తంగా ప్రజలను చైతన్యపరుస్తూ ఓటు హక్కు పరిరక్షణ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాయని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కళ్యాణ్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సాయి గణేష్ నగర్ రోడ్ నెం. 12లో ఘనంగా 'శ్రీ కృష్ణ సేవా ఫౌండేషన్ అనాథ ఆశ్రమం' ప్రారంభం

(ప్రజా వీక్షణం)ఖమ్మం బ్యూరో

ఖమ్మం:---సామాజిక సేవ మరియు దానధర్మాలే ధ్యేయంగా సాయి గణేష్ నగర్, రోడ్ నంబర్ 12లో "శ్రీ కృష్ణ సేవా ఫౌండేషన్ అనాథ ఆశ్రమం"ను ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ పాలకుర్తి కృష్ణ ఆధ్వర్యంలో సాయి గణేష్ నగర్ రోడ్ నెంబర్ 12లో గల కాళీకామాత ఆలయం వద్ద ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా చైర్మన్ డాక్టర్ పాలకుర్తి కృష్ణ మాట్లాడుతూ. ఈ ఆశ్రమం వివిధ రాష్ట్రాలు, జిల్లాలు దాటి మతిస్థిమితం లేక మురికి కాలవల్లో నీరు తాగుతూ దుర్భరమైన జీవితం గడుపుతున్న అనాధలకు అభాగ్యులకు ఆసరాగా శ్రీ కృష్ణ సేవా ఫౌండేషన్ అనాథ ఆశ్రమం అండగా ఉంటుందని తెలిపారు. సేవా ఫౌండేషన్ ఎలాంటి లాభాపేక్ష ఆశించకుండా నిస్వార్థంతో పని చేస్తున్న వ్యక్తులు అండదండలుగా నిలవాలని, ప్రజల్లో మానవత్వాన్ని సేవాభావంతో సేవలందించి మధర్ థెరిస్సా లాంటి వారిని ఆదర్శంగా తీసుకొని ఖమ్మం జిల్లాను అనాధలు అభాగ్యులు లేని జిల్లాగా తెలంగాణ రాష్ట్రంలో నెంబర్ వన్ జిల్లాగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ నేపథ్యంలో శ్రీ కృష్ణ సేవా ఫౌండేషన్ కు ప్రతి ఒక్కరూ అనాథలను పోలీసు వారికి సమాచారం ఇచ్చి ఫౌండేషన్ కు తరలించాలని పిలుపునిచ్చారు. సమాజంలో పేదలు, నిరుపేదలు, అనాథలు మరియు సహాయం కావాల్సిన ప్రతి ఒక్కరికీ అండగా నిలవడమే ఈ శ్రీ కృష్ణ సేవా ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. రాబోయే రోజుల్లో ఫౌండేషన్ ద్వారా అనేక రకాల సామాజిక, వైద్య, విద్య సంబంధిత సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపడతామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, ఫౌండేషన్ సభ్యులు శ్రీ కృష్ణ సేవా ఫౌండేషన్ గౌరవ సలహాదారులు పాలకుర్తి జ్యోతి, వైస్ ప్రెసిడెంట్ పుట్టపర్తి నర్సింహారావు, కార్యదర్శి మచ్చా శ్రీదేవి, మచ్చా రవి, కోశాధికారి పాలకుర్తి మనీషా, సామాజిక సేవకులు మంద వెంకటేశ్వర్లు, సభ్యులు పొందూరి నాగమణి, బోయినపల్లి కోఠి రెడ్డి, సీనియర్ న్యాయవాది గౌరిచెట్టి గోవర్ధన్, మొగిలి నాగేశ్వరరావు, భక్తి గాయకులు రాయల నాగసాయి, బాబా వీరా అవుతార్ అవులీయా, అధ్యక్షులు శ్రీరాం, మతగాని దాసు మరియు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని, సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన డాక్టర్ పాలకుర్తి కృష్ణను అభినందించారు.

ప్రజావీక్షణం
దినపత్రిక

SPORTS/ BUSINESS

02 సోమవారం నవంబర్ 2026

II

www.prajaveekshanam.in



వైభవ్‌ను పక్కనపెట్టడం సరికాదు: టీమిండియాపై కైఫ్ విమర్శలు

-యువ ఆటగాడి ఆత్మవిశ్వాసంపై ప్రభావం పడుతుందని వ్యాఖ్య

-మూడో టీ20లో 19 బంతుల్లో 45 పరుగులు చేసిన వైభవ్

-ఇషాన్ కిషన్ తిరిగి రావడంతో నాలుగో మ్యాచ్‌లో బెంచ్‌కే పరిమితం

-ఇతర యువ ఆటగాళ్లను ప్రోత్సహిస్తూ వైభవ్‌ను తప్పించడం సరికాదన్న కైఫ్

న్యూజిలాండ్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌లో యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీని నాలుగో మ్యాచ్‌లో పక్కనపెట్టడంపై భారత మాజీ క్రికెటర్ మొహమ్మద్ కైఫ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. అద్భుతంగా రాణించిన ఆటగాడిని ఇలా తప్పించడం అతని ఆత్మవిశ్వాసానికి మంచిది కాదని, జట్టు తీసుకున్న ఈ నిర్ణయం సరికాదని ఆయన విమర్శించాడు.గాయపడిన ఇషాన్ కిషన్ స్థానంలో జట్టులోకి వచ్చిన వైభవ్ సూర్యవంశీ, మూడో టీ20లో అద్భుతంగా రాణించాడు. కేవలం 19 బంతుల్లోనే 45 పరుగులు చేసి అభిషేక్ శర్మతో కలిసి అద్భుత భాగస్వామ్యం నెలకొల్పాడు. అయితే, నాలుగో మ్యాచ్‌కు ఇషాన్ కిషన్ ఫిట్‌నెస్ సాధించడంతో, వైభవ్‌ను పక్కనపెట్టి అతడిని జట్టులోకి తీసుకున్నారు. ఈ మ్యాచ్‌లో భారత్ 87 పరుగుల తేడాతో ఓటమిపాలైంది.ఈ విషయంపై తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడిన కైఫ్ “ఒక ఆటగాడికి ఇది మంచి వార్త కాదు. అతడు భవిష్యత్ సూపర్‌స్టార్ అయ్యే అవకాశం ఉంది. మూడో మ్యాచ్‌లో అభిషేక్‌తో కలిసి ఆరు ఓవర్లలోనే 100 పరుగులు సాధించాడు. ఇలాంటి ప్రదర్శన తర్వాత పక్కనపెట్టడం అతని ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తుంది. ఇది ఒక సీనియర్ ఆటగాడికి జరిగినా మంచిది కాదు” అని అన్నాడు.“ఇప్పటికే సిరీస్ గెలిచినందున, ఈ మ్యాచ్‌లో అతనికి అవకాశం ఇచ్చి ఉండాల్సింది. భువనేశ్వర్‌ను తప్పించి మాయాంక్ యాదవ్, ప్రిన్స్ యాదవ్‌ల వంటి యువ ఆటగాళ్లను ప్రోత్సహిస్తున్నామని చెబుతున్నారు. అదే తర్కంతో వైభవ్‌ను కూడా ఆడించాల్సింది కదా?” అని కైఫ్ ప్రశ్నించాడు. అసలు ఇషాన్ కిషన్ పూర్తి ఫిట్‌నెస్‌తో లేకపోవచ్చునని, అతడికి విశ్రాంతి ఇచ్చి ఉండవచ్చని కూడా అభిప్రాయపడ్డాడు.అయితే, జట్టు యాజమాన్యం మాత్రం అభిషేక్ శర్మ, సంజూ శామ్సన్‌ల ఓపెనింగ్ జోడీని కొనసాగించాలనే ఆలోచనతో ఉన్నట్లు తెలుస్తోంది. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, అసిస్టెంట్ కోచ్ సితాంషు కోటక్ గతంలో ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. మరోవైపు స్టీఫెన్ ఫ్లెమింగ్ వంటి వారు జట్టు నిర్ణయాన్ని సమర్థిస్తూ, వైభవ్‌కు సరైన సమయంలో అవకాశం వస్తుందని పేర్కొన్నారు. ఆదివారం (నేడు) హామిల్టన్‌లో జరగనున్న ఐదో, చివరి టీ20లోనైనా వైభవ్ సూర్యవంశీకి అవకాశం దక్కుతుందో లేదో చూడాలి.

ఆ విషయాల్లో మేం ఇంకా మెరుగ్గా ఉండాల్సింది..

న్యూజిలాండ్‌తో ఓటమిపై శ్రేయస్



-ఐదో టీ20లో ఓటమికి బౌలింగ్, ఫీల్డింగ్ లోపాలే కారణమన్న శ్రేయస్

-ఇషాన్, శ్రేయస్ అర్ధశతకాలతో భారత్ 191/8 స్కోరు

-వరుస ఓవర్లలో వికెట్లు కోల్పోవడంతో తగ్గిన ఇన్నింగ్స్ జోరు

సీఫర్ట్, ఫిలిప్స్ క్యాచ్‌లను వదిలేయడాన్ని ప్రస్తావించిన కెప్టెన్

-ఫీల్డింగ్‌పై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని శ్రేయస్ సూచన

బ్యాటింగ్‌లో కోల్పోయిన ఊపు, బౌలింగ్, ఫీల్డింగ్‌లో పేలవ ప్రదర్శనే న్యూజిలాండ్‌తో ఐదో టీ20లో ఓటమికి కారణమని భారత టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ అభిప్రాయపడ్డాడు. తొలి ఇన్నింగ్స్‌లో ఇషాన్ కిషన్‌తో కలిసి మంచి భాగస్వామ్యం నెలకొల్పినా.. వరుస ఓవర్లలో వికెట్లు కోల్పోవడంతో ఆశించిన స్కోరు సాధించలేకపోయామని చెప్పాడు. బౌలింగ్, ఫీల్డింగ్‌లోనూ మరింత మెరుగైన ప్రదర్శన కనబర్చాల్సిందని అంగీకరించాడు.ఆదివారం సెడ్డన్ పార్క్‌లో జరిగిన ఐదో టీ20లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 191/8 పరుగులు చేసింది. ఇషాన్ కిషన్ (61), శ్రేయస్ అయ్యర్ (50) అర్ధశతకాలతో రాణించారు. అయితే వీరిద్దరూ 11, 12వ ఓవర్లలో వరుసగా ఔటవడంతో భారత్ ఇన్నింగ్స్ జోరు తగ్గింది. కొత్తగా క్రీజులోకి వచ్చిన బ్యాటర్లపై ఒత్తిడి పెరిగిందని శ్రేయస్ తెలిపాడు.పిచ్‌పై బంతి స్వింగ్ అవడంతో పాటు కొన్ని సందర్భాల్లో వేగంగా దూసుకొచ్చిందని చెప్పాడు. హార్డ్ లెంగ్త్ బంతులను ఎదుర్కోవడం సవాలుగా మారిందన్నాడు. తాను, తిలక్ వర్మ కూడా ఇలాంటి బంతులకే ఔటయ్యామని గుర్తుచేశాడు. ఈ పరిస్థితుల్లో 194 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించడం ఫర్వాలేదనిపించిందని పేర్కొన్నాడు.అయితే బౌలింగ్, ఫీల్డింగ్‌లో జట్టు ఇంకా మెరుగ్గా ఆడాల్సిందని శ్రేయస్ అన్నాడు. ఛేజింగ్‌లో టిమ్ సీఫర్ట్ 13 పరుగుల వద్ద ఉన్నప్పుడే నమన్ ధీర్ క్యాచ్ వదిలేశాడు. తర్వాత గ్లెన్ ఫిలిప్స్ ఇచ్చిన కఠినమైన క్యాచ్‌ను సంజు శాంసన్ అందుకోలేకపోయాడు. ఈ తప్పిదాలపై జట్టు సమీక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నాడు. ముఖ్యంగా ఫీల్డింగ్‌పై దృష్టి పెట్టాలని సూచించాడు.న్యూజిలాండ్ పర్యటన మంచి అనుభవాన్నిచ్చిందని శ్రేయస్ చెప్పాడు. తొలి మూడు మ్యాచ్‌ల్లోనే భారత్ సిరీస్‌ను కైవసం చేసుకోవడంతో చివరి రెండు మ్యాచ్‌ల్లో ప్రయోగాలు చేసేందుకు అవకాశం లభించిందన్నాడు. ఐదో మ్యాచ్‌లో తమను తాము పరీక్షించుకునే మంచి అవకాశం వచ్చినా.. దాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయామని అంగీకరించాడు.

ఇషాన్ కిషన్ అరుదైన ఘనత..



సూర్యకుమార్ రికార్డు తెరమరుగు!

-ఒకే ఏడాది అత్యధిక టీ20 పరుగులు చేసిన భారత ఆటగాడిగా ఇషాన్

-2026లో ఇప్పటివరకు 37 ఇన్నింగ్స్‌ల్లో 1,220 పరుగులు

-సూర్యకుమార్ 1,164 పరుగుల రికార్డు అధిగమించిన ఇషాన్

-ప్రపంచవ్యాప్తంగా ఒకే ఏడాది అత్యధిక పరుగులు చేసిన వారి జాబితాలో నాలుగో స్థానం

-అంతర్జాతీయ టీ20ల్లో 2 వేల పరుగుల మైలురాయి పూర్తి

1,345 బంతుల్లో 2 వేల పరుగులు చేసిన మూడో వేగవంతమైన భారత ఆటగాడు టీమిండియా యువ వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ అరుదైన ఘనత సాధించాడు. అంతర్జాతీయ టీ20ల్లో ఒక క్యాలెండర్ ఏడాదిలో అత్యధిక పరుగులు చేసిన భారత ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. న్యూజిలాండ్‌తో ఆదివారం జరిగిన ఐదో టీ20లో ఈ ఘనత అందుకున్నాడు. ఈ మ్యాచ్‌లో 32 బంతుల్లో 61 పరుగులు చేసి జట్టు స్కోరు పెరగడంలో కీలక పాత్ర పోషించాడు.సూర్యకుమార్ రికార్డు బద్దలు2022లో టీమిండియా మాజీ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ 31 ఇన్నింగ్స్‌ల్లో 1,164 పరుగులు చేశాడు. ఇప్పటివరకు ఇదే భారత రికార్డుగా ఉంది. ఇషాన్ ఈ ఏడాది 37 ఇన్నింగ్స్‌ల్లో 1,220 పరుగులు చేసి ఆ రికార్డును అధిగమించాడు. ఐదో టీ20కి ముందు అతడి ఖాతాలో 1,159 పరుగులు ఉన్నాయి. సూర్య రికార్డును అధిగమించడానికి మరో ఆరు పరుగులు అవసరం కాగా.. ఇన్నింగ్స్ ఆరంభంలోనే ఆ మైలురాయిని చేరుకున్నాడు.ప్రపంచ జాబితాలో నాలుగో స్థానంఒక క్యాలెండర్ ఏడాదిలో టీ20ల్లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో ఇషాన్ ప్రస్తుతం నాలుగో స్థానంలో నిలిచాడు. ఆస్ట్రియా ఆటగాడు కరణ్‌బీర్ సింగ్ 1,488 పరుగులతో అగ్రస్థానంలో ఉన్నాడు. పాకిస్థాన్ ఆటగాడు మహ్మద్ రిజ్వాన్ 1,326 పరుగులతో రెండో స్థానంలో, బహ్రెయిన్ ఆటగాడు ఫయాజ్ అహ్మద్ 1,251 పరుగులతో మూడో స్థానంలో ఉన్నారు. టెస్టు హోదా కలిగిన దేశాల ఆటగాళ్లలో ఇషాన్ రెండో స్థానంలో నిలిచాడు.2 వేల పరుగుల మైలురాయిఇదే మ్యాచ్‌లో ఇషాన్ అంతర్జాతీయ టీ20ల్లో 2 వేల పరుగుల మైలురాయిని కూడా అందుకున్నాడు. బంతుల పరంగా ఈ ఘనత సాధించిన మూడో వేగవంతమైన భారత ఆటగాడిగా నిలిచాడు. ఇషాన్ 1,345 బంతుల్లో ఈ పరుగులు పూర్తి చేశాడు. అభిషేక్ శర్మ 1,024 బంతుల్లో, సూర్యకుమార్ యాదవ్ 1,164 బంతుల్లో ఈ మైలురాయిని చేరుకున్నారు.గాయాన్ని అధిగమించి మెరుపులుఈ సిరీస్‌లో ఇషాన్‌కు ఆరంభం ఆశించిన స్థాయిలో లేదు. ఆడిన తొలి మ్యాచ్‌లో ఒక పరుగు, నాలుగో టీ20లో సున్నాకే వెనుదిరిగాడు. కుడి తొడ కండరాల గాయంతో మధ్యలో రెండు మ్యాచ్‌లకు దూరమయ్యాడు. అయితే చివరి మ్యాచ్‌లో అర్ధశతకంతో మెరిసి రెండు కీలక రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు.

ఇషాన్, శ్రేయస్ అర్ధశతకాలు వృథా.. చివరి టీ20లో భారత్‌కు ఓటమి



న్యూజిలాండ్‌తో సిరీస్‌ను ఇప్పటికే కైవసం చేసుకున్న టీమిండియాకు ఆఖరి టీ20లో ఓటమి తప్పలేదు. ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్ అర్ధ శతకాలతో 191 పరుగులు చేసినా.. టిమ్ సీఫర్ట్ (93), గ్లెన్ ఫిలిప్స్ (65 నాటౌట్) ధాటికి న్యూజిలాండ్ లక్ష్యాన్ని అలవోకగా ఛేదించింది. మరో 12 బంతులు మిగిలుండగానే ఏడు వికెట్ల తేడాతో గెలిచి సిరీస్‌ను 3-2తో ముగించింది.ఇషాన్, శ్రేయస్ అర్ధ శతకాలతో రాణింపుటాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బలు తగిలాయి. అభిషేక్ శర్మ 1, సంజూ శాంసన్ 4 పరుగులకే ఔటయ్యారు. ఈ దశలో క్రీజులోకి వచ్చిన ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్ కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఇద్దరూ దూకుడుగా ఆడుతూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు. ఇషాన్ కిషన్ 32 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్సర్లతో 61 పరుగులు చేశాడు. శ్రేయస్ అయ్యర్ 23 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సర్లతో 50 పరుగులు సాధించాడు. వీరిద్దరూ రెండో వికెట్‌కు కీలక భాగస్వామ్యాన్ని అందించారు. ముఖ్యంగా మైఖేల్ బ్రేస్‌వెల్ వేసిన పదో ఓవర్లో ఏకంగా 27 పరుగులు రాబట్టారు. దీంతో పది ఓవర్లకు భారత్ 111/2తో పటిష్ఠ స్థితిలో నిలిచింది.అయితే అర్ధ శతకాల తర్వాత ఇద్దరూ స్వల్ప వ్యవధిలోనే ఔటయ్యారు. ఇషాన్ కిషన్‌ను బ్లెయిర్ టిక్నర్, శ్రేయస్ అయ్యర్‌ను నాథన్ స్మిత్ పెవిలియన్‌కు పంపించారు. తిలక్ వర్మ 6 పరుగులకే వెనుదిరిగాడు. వరుస వికెట్లు కోల్పోయిన భారత్‌ను నామన్ ధీర్, నితీశ్ కుమార్ రెడ్డి ఆదుకున్నారు. నామన్ ధీర్ 23 బంతుల్లో 4 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 33 పరుగులు చేశాడు. నితీశ్ కుమార్ రెడ్డి 17 బంతుల్లో 2 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 22 పరుగులు సాధించాడు. చివర్లో భువనేశ్వర్ కుమార్ 6, అర్ష్‌దీప్ సింగ్ 1 పరుగు చేశారు. ప్రిన్స్ యాదవ్ ఖాతా తెరవలేదు. దీంతో నిర్ణీత 20 ఓవర్లు ముగిసేసరికి భారత్ 191 పరుగులకు చేరుకుంది.న్యూజిలాండ్ బౌలర్లలో ఆడమ్ మిల్నే 19 పరుగులిచ్చి నాలుగు వికెట్లు పడగొట్టాడు. బ్లెయిర్ టిక్నర్ 38 పరుగులిచ్చి రెండు వికెట్లు, నాథన్ స్మిత్ 28 పరుగులిచ్చి రెండు వికెట్లు తీశారు.సీఫర్ట్ విధ్వంసం.. ఫిలిప్స్ అండ192 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఫిన్ అలెన్ 2 పరుగులకే అర్ష్‌దీప్ సింగ్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. ఆ తర్వాత టిమ్ సీఫర్ట్, డారిల్ మిచెల్ భారత బౌలర్లపై ఎదురుదాడికి దిగారు. ముఖ్యంగా సీఫర్ట్ దూకుడుగా ఆడుతూ పరుగుల వరద పారించాడు. 13 పరుగుల వద్ద నామన్ ధీర్ చేతికి చిక్కాల్సిన సీఫర్ట్ క్యాచ్‌ను జారవిడిచాడు. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకున్న అతడు భారత బౌలర్లను ఉతికారేశాడు. కేవలం 50 బంతుల్లో 11 ఫోర్లు, 5 సిక్సర్లతో 93 పరుగులు చేశాడు. సెంచరీకి చేరువైన సమయంలో నితీశ్ కుమార్ రెడ్డి బౌలింగ్‌లో బౌల్డ్ అయ్యాడు.మరోవైపు డారిల్ మిచెల్ కూడా వేగంగా ఆడాడు. 16 బంతుల్లో 29 పరుగులు చేసి వరుణ్ చక్రవర్తి బౌలింగ్‌లో అభిషేక్ శర్మకు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. అప్పటికి న్యూజిలాండ్ స్కోరు 84/2గా ఉంది. మిచెల్ ఔటైన తర్వాత క్రీజులోకి వచ్చిన గ్లెన్ ఫిలిప్స్.. సీఫర్ట్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. వీరిద్దరూ భారత బౌలర్లపై విరుచుకుపడ్డారు. ఫిలిప్స్ 38 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్సర్లతో 65 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. 15.3వ ఓవర్లో సీఫర్ట్ ఔటైనప్పటికీ.. ఫిలిప్స్ జోరు తగ్గలేదు. చివరి ఓవర్లలో అర్ష్‌దీప్ సింగ్ బౌలింగ్‌లో సిక్స్, ఫోర్లు బాదాడు. అనంతరం భువనేశ్వర్ కుమార్ వేసిన 18వ ఓవర్లో వరుసగా రెండు ఫోర్లు కొట్టి మ్యాచ్‌ను ముగించాడు. మరోవైపు బీవన్ జాకబ్స్ ఒక పరుగుతో నాటౌట్‌గా నిలిచాడు. దీంతో న్యూజిలాండ్ 17.6 ఓవర్లలో 195/3 స్కోరు చేసి ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది.

భారత్ బౌలర్లపై విరుచుకుపడ్డ కివీస్.. 3-2తో సిరీస్ ముగింపు



-ఐదో టీ20లో భారత్‌పై కివీస్ ఘన విజయం

-ఏడు వికెట్ల తేడాతో న్యూజిలాండ్ గెలుపు

-భారత్ స్కోరు 191/8

-ఇషాన్ కిషన్ 61 పరుగులు, శ్రేయస్ అయ్యర్ అర్ధశతకం

-రెండు ఓవర్లు మిగిలుండగానే విజయాన్ని అందుకున్న కివీస్

-సీఫర్ట్ 93, ఫిలిప్స్ 65 నాటౌట్

ఐదో టీ20లోనూ భారత జట్టుకు నిరాశే ఎదురైంది. సొంతగడ్డపై న్యూజిలాండ్ అద్భుతంగా ఆడి భారత్‌పై 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 191 పరుగులు చేసింది. లక్ష్యాన్ని న్యూజిలాండ్ 18 ఓవర్లలోనే 3 వికెట్లు కోల్పోయి ఛేదించింది. తొలి మూడు మ్యాచ్ ల్లో వరుస విజయాలతో భారత్ ఇప్పటికే సిరీస్‌ను కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. అయితే, చివరి రెండు మ్యాచ్ ల్లోనూ న్యూజిలాండ్ నెగ్గడంతో, ఈ ఐదు మ్యాచ్ ల సిరీస్ లో భారత్ ఆధిక్యం 3-2కి తగ్గింది. నేటి మ్యాచ్ విషయానికొస్తే.. భారత్ ఇన్నింగ్స్‌లో ఇషాన్ కిషన్ (61; 32 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్సర్లు), శ్రేయస్ అయ్యర్ (50; 23 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సర్లు) మెరుపు అర్ధశతకాలతో ఆకట్టుకున్నారు. నమన్ ధీర్ 33, నితీశ్ కుమార్ రెడ్డి 22 పరుగులు చేశారు. అయితే మిగతా బ్యాటర్లు పెద్దగా రాణించలేకపోయారు. న్యూజిలాండ్ బౌలర్లలో ఆడమ్ మిల్నే 19 పరుగులిచ్చి నాలుగు వికెట్లు పడగొట్టాడు. నాథన్ స్మిత్, బ్లెయిర్ టిక్నర్ రెండేసి వికెట్లు తీశారు.192 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన కివీస్‌కు టిమ్ సీఫర్ట్ (93; 50 బంతుల్లో 11 ఫోర్లు, 5 సిక్సర్లు), గ్లెన్ ఫిలిప్స్ (65 నాటౌట్; 38 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్సర్లు) అద్భుత విజయాన్ని అందించారు. డారిల్ మిచెల్ 29 పరుగులతో రాణించాడు. సీఫర్ట్-మిచెల్ జోడీ రెండో వికెట్‌కు 73 పరుగులు జోడించగా, సీఫర్ట్-ఫిలిప్స్ జంట మూడో వికెట్‌కు 86 పరుగులు చేసింది. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, నితీశ్ కుమార్ రెడ్డి ఒక్కో వికెట్ తీశారు. సీఫర్ట్-ఫిలిప్స్ ధాటికి భారత బౌలర్లు భారీగా పరుగులు సమర్పించుకున్నారు. మరో రెండు ఓవర్లు మిగిలుండగానే కివీస్

ప్రజావీక్షణం
దినపత్రిక

‘నగీనా’గా మారిన జాన్వీ.. తల్లి శ్రీదేవికి ఐకానిక్ నివాళి!





-హాలోవీన్ సందర్భంగా తల్లి శ్రీదేవిని గుర్తుచేసుకున్న జాన్వీ కపూర్

-1986 నాటి ‘నగీనా’ సినిమాలోని ఐకానిక్ లుక్‌లో దర్శనం

-సినిమా పోస్టర్‌ను రీక్రియేట్ చేసిన జాన్వీ

-జాన్వీ లుక్‌పై ప్రశంసలు కురిపించిన కరీనా, కరిష్మా కపూర్

యంగ్ బ్యూటీ జాన్వీ కపూర్ తన తల్లి, దివంగత నటి శ్రీదేవిని మరోసారి గుర్తుచేసుకున్నారు. హాలోవీన్ సెలబ్రేషన్ ను పురస్కరించుకుని, శ్రీదేవి కెరీర్‌లోనే ఒక మైలురాయిగా నిలిచిన ‘నగీనా’ (1986) సినిమాలోని ఆమె ఐకానిక్ లుక్‌ను రీక్రియేట్ చేశారు. అచ్చం తన తల్లిని పోలినట్టుగా సిద్ధమై, ఆ ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకోగా, అవి ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.వివరాల్లోకి వెళితే, హాలోవీన్ కోసం జాన్వీ కపూర్ ‘నాగిన’ చిత్రంలోని శ్రీదేవి పాత్రను ఎంచుకున్నారు. గులాబీ రంగు కాస్ట్యూమ్, దానికి సరిపోయే ఆభరణాలు, ప్రత్యేకమైన మేకప్, హెయిర్‌స్టైల్‌తో అప్పటి శ్రీదేవిని గుర్తుకుతెచ్చారు. కేవలం గెటప్‌తోనే సరిపెట్టకుండా, ‘నగీనా’ సినిమా పోస్టర్‌ను, కొన్ని నాటకీయ దృశ్యాలను కూడా రీక్రియేట్ చేసి అభిమానులను ఆకట్టుకున్నారు.ఈ ఫోటోలను తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ జాన్వీ ఓ భావోద్వేగ క్యాప్షన్ జోడించారు. “అందరికీ హ్యాపీ హాలోవీన్. సినీ చరిత్రలోని అత్యంత ఐకానిక్ క్షణాలలో ఒకదాన్ని రీక్రియేట్ చేయాల్సి వచ్చింది. హాలోవీన్ అంటే మనకు ఇష్టమైన పాత్రలు, పాప్ కల్చర్ మూమెంట్స్‌గా మారడం. కొన్నిసార్లు అవి భయపెట్టొచ్చు, కొన్నిసార్లు ఫన్నీగా ఉండొచ్చు, మరికొన్నిసార్లు అది ఒక నివాళి. అమ్మ (శ్రీదేవి), రిషి అంకుల్, అమ్రిష్ సర్‌ల కంటే ఐకానిక్ ఎవరుంటారు!!” అని ఆమె పేర్కొన్నారు.జాన్వీ పోస్ట్‌పై బాలీవుడ్ ప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్నారు. నటి కరీనా కపూర్ “టూ టూ గుడ్” అని కామెంట్ చేయగా, ఆమె సోదరి కరిష్మా కపూర్ హార్ట్ ఎమోజీలతో తన ప్రేమను వ్యక్తం చేశారు. భారతీయ సినిమా తొలి మహిళా సూపర్‌స్టార్‌గా కీర్తి పొందిన శ్రీదేవి, ‘సద్మా’, ‘మిస్టర్ ఇండియా’, ‘చాందిని’, ‘లమ్హే’ వంటి ఎన్నో మరపురాని చిత్రాలతో ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఆమె నటించిన ‘నగీనా’ చిత్రం అప్పట్లో ఓ సంచలనం సృష్టించింది. ఇప్పుడు అదే పాత్రలో జాన్వీ కనిపించడంతో అభిమానులు శ్రీదేవిని గుర్తుచేసుకుంటున్నారు.

ప్రభాస్ ‘ఫౌజీ’ షూటింగ్‌పై కీలక అప్‌డేట్..

నవంబర్ 3 నుంచి మళ్లీ సెట్స్‌లోకి పాన్ ఇండియా స్టార్!



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ వరుస భారీ చిత్రాలతో అభిమానులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం ఆయన చేతిలో పలు ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు ఉండగా, వాటిలో దర్శకుడు హను రాఘవపూడితో చేస్తున్న ‘ఫౌజీ’ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామాకు సంబంధించి తాజాగా ఓ ఆసక్తికరమైన అప్‌డేట్ బయటకు వచ్చింది. కొంతకాలం విరామం తర్వాత ఈ సినిమా చిత్రీకరణను తిరిగి ప్రారంభించేందుకు ప్రభాస్ సిద్ధమయ్యారు. ప్రస్తుతం ‘కల్కి 2’ చిత్రీకరణలో పాల్గొంటున్న ప్రభాస్.. త్వరలోనే ‘ఫౌజీ’ సెట్స్‌లోనూ అడుగుపెట్టనున్నారు. నవంబర్ 3, 2026 నుంచి ఈ సినిమా షూటింగ్ తిరిగి ప్రారంభం కానున్నట్లు సమాచారం. ఇప్పటికే చిత్రీకరణ తుది దశకు చేరుకున్న నేపథ్యంలో మిగిలిన భాగాన్ని త్వరగా పూర్తి చేయాలని చిత్ర బృందం భావిస్తున్నట్లు తెలుస్తోంది.ఇటీవల విడుదలైన ‘ఫౌజీ’ గ్లింప్స్ ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని పెంచింది. ప్రభాస్ లుక్, సినిమా నేపథ్యం, యాక్షన్ అంశాలు అభిమానులను ఆకట్టుకున్నాయి. దీంతో ఈ సినిమా ఎప్పుడు థియేటర్లలోకి వస్తుందా అని ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. హను రాఘవపూడి ఈ సినిమాను పీరియాడిక్ నేపథ్యంలో భారీ చారిత్రక యాక్షన్ డ్రామాగా రూపొందిస్తున్నారు. సాధారణ కమర్షియల్ కథలకు భిన్నంగా చారిత్రక నేపథ్యం, భావోద్వేగాలు, యాక్షన్ అంశాలకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్ కోసం ప్రభాస్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రంలో ప్రభాస్‌కు జోడీగా ఇమాన్వి నటిస్తోంది. ప్రముఖ సంగీత దర్శకుడు విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నారు. అనుపమ్ ఖేర్, మిథున్ చక్రవర్తి, జయప్రద వంటి సీనియర్ నటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు.‘ఫౌజీ’ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ సినిమా బడ్జెట్ రూ.700 కోట్లకు పైగా ఉంటుందని వార్తలు వినిపిస్తున్నాయి. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ప్రభాస్ పాన్ ఇండియా క్రేజ్, హను రాఘవపూడి దర్శకత్వ శైలి, భారీ తారాగణం సినిమాపై అంచనాలను పెంచుతున్నాయి. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం ‘ఫౌజీ’ చిత్రాన్ని 2027 మార్చి 19న ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని చిత్ర బృందం ప్రణాళిక సిద్ధం చేసింది. షూటింగ్ తిరిగి ప్రారంభం కానుండటంతో నిర్మాణ పనుల్లో వేగం పెరగనుంది. అయితే చిత్రీకరణ, ఇతర నిర్మాణానంతర పనులు అనుకున్న సమయానికి పూర్తయితేనే ఈ విడుదల తేదీ సాధ్యమవుతుంది.

అది సినిమా కాదు, చరిత్ర..

సీత పాత్రపై సాయి పల్లవి కీలక వ్యాఖ్యలు



-రామాయణం చిత్రంలో సీత పాత్ర కోసం తన ప్రిపరేషన్ గురించి చెప్పిన సాయి పల్లవి

-కేవలం ప్రార్థనలు, ధ్యానంతోనే ఈ పాత్రకు సిద్ధమయ్యానని వెల్లడి

-ఇది కేవలం సినిమా కాదు, భావి తరాలకు చరిత్ర అవుతుందన్న నటి

-ఒత్తిడిని గౌరవంగా ఎదుర్కోవడం సీత పాత్ర నుంచి నేర్చుకున్నానని వ్యాఖ్య

-రాముడిగా రణ్‌బీర్ కపూర్, లక్ష్మణుడిగా రవి దూబే నటిస్తున్నారని వెల్లడి

నటి సాయి పల్లవి త్వరలో రానున్న ‘రామాయణం’ చిత్రంలో సీతాదేవి పాత్రలో కనిపించనున్న విషయం విదితమే. ఈ ప్రతిష్టాత్మక పాత్ర కోసం తాను ఎలా సిద్ధమైందీ ఆమె తాజాగా వెల్లడించింది. అమితాబ్ బచ్చన్ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న ‘కౌన్ బనేగా కరోడ్‌పతి’ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె.. ఈ పాత్ర పోషణలో ప్రార్థన, ధ్యానం కీలక పాత్ర పోషించాయని పేర్కొంది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. “ఈ పాత్ర కోసం నేను ప్రధానంగా ప్రార్థనలు చేశాను. ఎందుకంటే మేము తెరకెక్కిస్తున్నది కేవలం సినిమా మాత్రమే కాదు.. ఇది చరిత్రగా నిలిచిపోతుంది. భవిష్యత్ తరాలు కూడా దీనిని వీక్షిస్తాయి. అందుకే ఆ పాత్రకు తగిన గౌరవం ఉండాలనే ఉద్దేశంతో ప్రార్థనలకే ప్రాధాన్యమిచ్చాను” అని వివరించింది.షూటింగ్ సమయంలో ఎదురయ్యే ఒత్తిడిని అధిగమించడానికి ధ్యానం ఎంతో తోడ్పడిందని సాయి పల్లవి తెలిపింది. “ఒత్తిడితో కూడిన పరిస్థితులు ఎదురైనప్పుడు.. ‘ఇలాంటి సమయంలో సీతమ్మ ఎలా స్పందించేవారు?’ అని ఆలోచించడం మొదలుపెట్టాను. ఆవేశపడకుండా ప్రశాంతంగా పరిస్థితులను గమనించడం సీతమ్మ పాత్ర నుంచే నేర్చుకున్నాను” అని ఆమె పేర్కొంది.నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తున్న ఈ భారీ చిత్రంలో శ్రీరాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, లక్ష్మణుడి పాత్రలో రవి దూబే నటిస్తున్నారు.



గౌతమ్ ప్రసాద్ యల్లపు దర్శకత్వంలో ‘ప్రొడక్షన్ నంబర్ 1’ చిత్రం..

పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభం!

సకల సమృద్ధి ఆర్ట్స్ పతాకంపై రూపొందుతున్న కొత్త చిత్రం ‘ప్రొడక్షన్ నంబర్ 1’ ఈరోజు లాంఛనంగా పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. ఈ చిత్రంలో హీరోగా రాజీవ్ వర్మ, హీరోయిన్‌గా మలైకా టి. వాసుపాల్ నటిస్తున్నారు. ఈ జంటపై ప్రముఖ గేయ రచయిత చంద్రబోస్ క్లాప్ కొట్టగా, నిర్మాత కనుమూరి ప్రసాద్ రాజు కెమెరా స్విచ్ ఆన్ చేశారు. అలాగే, చిత్ర దర్శకుడు గౌతమ్ ప్రసాద్ యల్లపు తొలి షాట్‌కు దర్శకత్వం వహించారు.దర్శకుడు గౌతమ్ ప్రసాద్ యల్లపు ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతుండటం విశేషం. అంతేకాకుండా ఈ చిత్రానికి ఆయన కథ, స్క్రీన్‌ప్లేను కూడా అందిస్తున్నారు. ఈ ఫ్యామిలీ బ్యాక్‌డ్రాప్ ప్రేమకథా చిత్రంలో అజయ్ ఘోష్, రాజ్‌కుమార్ కసిరెడ్డి, కుమనన్ అలియాస్ రమణ, జెమిని సురేష్, రమణ భార్గవ్, శివాజీ రాజా, ఆయూషి తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కనుమూరి ప్రసాద్ రాజు ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్నారు. ఆర్‌కే సేనాపతి సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరిస్తున్నారు.కుటుంబ సమేతంగా థియేటర్లకు వచ్చి హాయిగా ఎంజాయ్ చేసేలా ఈ సినిమాను దర్శకుడు తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన తొలి షెడ్యూల్ షూటింగ్ ఈ నెల 12వ తేదీ నుంచి హైదరాబాద్‌లో ప్రారంభం కానుంది. మొత్తం నాలుగు షెడ్యూల్స్‌లో ఈ చిత్రాన్ని పూర్తి చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తుండగా, మిగిలిన షెడ్యూల్స్ కోనసీమ పరిసర ప్రాంతాల్లో జరుగనున్నాయి. ఈ చిత్రానికి నిర్మాతగా కనుమూరి ప్రసాద్ రాజు వ్యవహరిస్తుండగా, ఆర్ట్ డైరెక్టర్‌గా విఠల్ కోసనం, ఎడిటర్‌గా జే.పి, కో-డైరెక్టర్‌గా శ్రీనివాస్ రాయి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా యర్రంశెట్టి దుర్గాప్రసాద్, కాస్ట్యూమ్స్‌గా చంద్రబోస్, పీఆర్ఓగా దుద్ది శ్రీను పనిచేస్తున్నారు.

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL) 9866330400 prajaveekshanam@gmail.com